తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
బుధవారం
07 మే 2025
పేజీలు : 8
Follow :

## వేములవాడలో భూసేకరణ పనులు వేగంగా చేయాలి

### 50 ఏండ్లుగా రోడ్డు విస్తరణకు నోచుకోలేదు

### నిర్వాసితులకు గజాన 30 వేలు : కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి మే 6 **(జనంసాక్షి):** వేములవాడలోని మూలవాగు నుంచి శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం వరకు రోడ్డు విస్తరణ కోసం భూసేకరణ పనులు వేగంగా పూర్తి చేయాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధికారులను ఆదేశించారు. వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి వెళ్లే మార్గంలో రోడ్డు విస్తరణ, భూ సేకరణ పనులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సంబంధిత అధికారులతో కలిసి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ వేములవాడలో 80 ఫీట్ల రోడ్డుకు మార్కింగ్ చేయడంతో పాటు,350 కుటుంబాలకు నష్టపరిహారం కింద గజానికి రూ 30 వేలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. అభివృద్ధిని అడ్డుకోవడం సరికాదన్నారు. వేములవాడలో 50 ఏండ్లుగా రోడ్ల విస్తరణ పనులకు ఆటంకాలు ఎదురవుతున్నాయని గుర్తు చేశారు. ఈసారి కచ్చితంగా 80 ఫీట్ల రోడ్డు విస్తరణ పనులు కొనసాగిస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు. నష్టపరిహారం కింద రూ 47 కోట్ల 80 లక్షలు కలెక్టర్ ఖాతాలో జమ అయ్యాయన్నారు. నిర్వాసితులందరికీ ప్రభుత్వం నష్ట పరిహారం అందజేస్తుందన్నారు.ఆలయం వద్ద రోడ్డు విస్తరణ పనులకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని, వీటికి అవసరమైన భూసేకరణ చేసేందుకు తొలగించాల్సినవి సర్వే చేసి త్వరగా అందించాలని సూచించారు. విధుల్లో అలసత్వం వహించిన అధికారులకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని ఆయన ఆదేశించారు. 315 ఇండ్ల నిర్మాణాల ప్రతిపాదనలను 4 టీంల ఇంజనీరింగ్ అధికారుల ద్వారా ఇప్పటి వరకు 257 ఇండ్లకు సంబంధించిన సర్వే పూర్తి చేసినట్లు,మిగిలినవి వీలైనంత త్వరగా అందిస్తామని అధికారులు తెలిపారు.భూ సేకరణ చట్టం 2013 సెక్షన్ 12 ప్రకారం భూసేకరణ నిమిత్తం సర్వే చేసే పూర్తి అధికారాలు తమకు ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. చట్టంపై అధికారులు అవగాహన పెంచుకొని వారంలో మొత్తం భూ సేకరణ సర్వే పొరపాట్లు జరగకుండా పూర్తి చేసి ప్రతిపాదనలు అందిస్తే వెంటనే అవార్డులు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాధాబాయి, మున్సిపల్, ఆర్ అండ్ బి, ఇంజనీరింగ్ అధికారులు, పాల్గొన్నారు.



## జాతీయ రహదారి సీ.ఎన్.జి పనులు వేగవంతంగా పూర్తి చేయాలి

### కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**మంథని, (జనంసాక్షి) :** వరంగల్ మంచిర్యాల జాతీయ రహదారి సి.ఎన్.జి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంథని మండలంలో విస్తృతంగా పర్యటించారు. మంథని మండలం లోని వేం పాడు గ్రామంలో జరుగుతున్న జాతీయ రహదారి పనులు, పుట్ట పాక గ్రామం, మంథని వ్యవసాయ మార్కెట్ యార్డ్, ఎక్లాస్ పూర్ గ్రామాలలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను, మంథని పట్టణం పాత పాల కేంద్రంలో కుట్టు శిక్షణ కేంద్రం ఏర్పాటు పనులను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ.. వరంగల్ - మంచిర్యాల జాతీయ రహదారి కి సంబంధించి జరుగుతున్న సీ.ఎన్.జి పనులను వేగవంతం చేయాలని, 3 రోజుల వ్యవధి లోగా ఈ పనులు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. యాసంగి పంట సీజన్ లో రైతులు పండించిన నాణ్యమైన ధాన్యం చివరి గింజ వరకు ప్రభుత్వం మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేస్తుందని కలెక్టర్ తెలిపారు. ధాన్యం కొనుగోలు వేగవంతంగా జరుగుతుం దని, కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన

## సిహెచ్‌పి కార్మికుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న యాజమాన్యం

### పాండ్స్ ఏర్పాటు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్న యాజమాన్యం

### ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి జీగురు రవీందర్



**యైటింక్లయిన్ కాలని మే 06 (జనంసాక్షి) :** సింగరేణి ఆర్జీ-2 ఏరియా ఓసీపీ-3 సిహెచ్‌పి కార్మికుల ప్రాణాలతో చెలగాటమాడుతుందని, పాండ్స్ ఏర్పాటు చేయడంలో యాజమాన్యం నిర్లక్ష్యం వహిస్తుందని ఏఐటీయూసీ బ్రాంచి కార్యదర్శి జీగురు రవీందర్, సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ ప్రకాష్‌లు తెలిపారు. సిహెచ్‌పిలోని కార్మికులు దుమ్ము, ధూళి, ఫైర్‌కోల్ వంటి సమస్యలతో చాలాకాలంగా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈ సమస్యలను పరిష్కరించాలని గుర్తింపు సంఘం ఏఐటీయూసీ యూనియన్ నాయకులు, కార్మికులు పలుమార్లు యాజమాన్యాన్ని చెప్పినప్పటికి ఇప్పటివరకూ సమస్యలు పరిష్కారం కోసం ఎలాంటి ప్రయత్నాలు చేయకపోవడం యాజమాన్యానికి మిగతా6లో

## తెలంగాణ యాష్ పాండ్ సమీపంలో గ్రీన్ బెల్ట్ అభివృద్ధికి

- ఎన్టీపీసీ-రామగుండం అండ్ తెలంగాణలో ప్లాంటేషన్ డ్రైవ్..
- ఎన్టీపీసీ ఆర్ఈడీ చందన్‌కుమార్ సమంత..

10లో

## భూ భారతి రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

### కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**రుద్రంగి, మే 06 (జనంసాక్షి)** భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం అమలులో భాగంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పిలుపు ఇచ్చారు.భూ భారతి పైలట్ ప్రాజెక్ట్ రెవెన్యూ సదస్సులలో భాగంగా రుద్రంగి, మానాలలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను కలెక్టర్ మంగళవారం పరిశీలించారు.రైతులు, ప్రజలతో ముఖాముఖి మాట్లాడి,వారి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. భూ భారతి చట్టంపై అవగాహన కల్పించి, రైతుల సందేహాలను నివృత్తి చేశారు. భూ సమస్యలు పరిష్కరించి, రైతులకు వారి భూములపై పూర్తి హక్కులు కల్పించేందుకు ప్రభుత్వం భూభారతి చట్టం అమలు చేస్తోందని కలెక్టర్ తెలిపారు. ఆయన వెంట స్థానిక మార్కెట్ కమిటీ చైర్మన్ చేలుకల తిరుపతి తో పాటు నాయకులు అధికారులు ఉన్నారు.


## చందుర్తి నుండి మోత్కరావుపేట రోడ్డు నిర్మాణం పనులు

# పూర్తయ్యేది ఎప్పుడో?





**మేడిపల్లి ( జనంసాక్షి )** చందుర్తి మండలం నుండి ఉమ్మడి మేడిపల్లి మండలం మారుమూల ఆటవిక గ్రామమైన మోత్కరావుపేట రోడ్డు నిర్మాణ పనులు పూర్తయ్యేది ఎప్పుడో అన్నట్లు మండల ప్రజలు ఆశతో ఎదురుచూస్తున్నారు. చెందుర్తి నుండి మోత్కరావుపేట రెండు వరుస రహదారుల నిర్మాణం కొరకై అంచనా విలువ 1975. 00 లక్షలు కాగా 5 డిసెంబర్ 2017 లో శంకుస్థాపన పనులు అప్పటి పార్లమెంటు సభ్యులు బోయినపల్లి వినోద్ కుమార్, వేములవాడ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్ బాబు సభాధ్యక్షులుగా శిలాఫలకం వేసి శంకుస్థాపన చేశారు. చెందుర్తి నుండి మోత్కరావుపేట రోడ్డు0/0 నుండి 10/0 రెండు వరుస రహదారుల నిర్మాణ పనుల కొరకై ఏర్పాటు చేయగా అటవీశాఖ అనుమతుల జాప్యంతో నేటి వరకు ఇచ్చిన హామీ అమలు కాలేకపోయింది. ప్రభుత్వాలు మారిన ఎమ్మెల్యేలు మారిన తీరు మారని వైనమిది. అటవీ శాఖ సుమారు నాలుగు కిలోమీటర్ల అనుమతి జాప్యంతో రెండు మండలాల ప్రజలకు వేములవాడ నియోజకవర్గానికి చేరటంలో మిగతా 2లో


## ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పై అభిమానం పెండ్లి పత్రికకెక్కింది..

**సాలూర మండలం హున్స గ్రామ వీరాభిమాని మల్లిఖార్జున్**

**బోధన్, మే 6 ( జనంసాక్షి ) :**

సాధారణంగా ఒక వ్యక్తిపై అభిమానం ఉంటే చేతి పైన, తలపైన, వీపు పైన ఆయన పేరు రాసుకుంటారు... ఇంకా అభిమానం ఉంటే అభిమానించే వ్యక్తి పేరును పచ్చబొట్టుతోనో రాసుకుంటారు... అయితే నిజామాబాద్ జిల్లా సాలూర మండలం హున్స గ్రామానికి చెందిన మల్లిఖార్జున్ అనే యువకుడు మాత్రం తన అభిమానాన్ని తన పెళ్లి పత్రికపై వేసుకొని తన అభిమానాన్ని చాటారు. హున్స గ్రామానికి చెందిన మర్కల్ మల్లిఖార్జున్ కు చిన్నప్పటినుండి పవన్ కళ్యాణ్ అంటే పిచ్చి అభిమానం. అది కొనసాగుతూ ఇప్పటివరకు పవన్ కళ్యాణ్ ను అనుకరిస్తూ ఆయన సినిమాలు చూస్తూ కాలం గడుపుతున్నారు. తన వివాహం నిర్మల్ జిల్లా లోకేశ్వరం మండలం పంచగుడి గ్రామానికి చెందిన దీపారాణితో నిశ్చయమైంది. ఈ మేరకు ఈనెల 14 తేదీన బోధన్ పట్టణంలోని రవి గార్డెన్ లో వీరి వివాహం కానున్నది. అయితే మల్లిఖార్జున్ తన అభిమానాన్ని తన వివాహ పత్రికలో ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఫోటోతో పాటు జనసేన పార్టీ లోగోను ప్రముఖంగా ముద్రించి తన అభిమానాన్ని చాటుకున్నారు. పెళ్లి పత్రికను బంధువులకు స్నేహితులకు పంపిణీ చేసిన అనంతరం పెళ్లి పత్రికను చూసిన వారు మల్లిఖార్జున్ అభిమానం అనే పిచ్చి పెళ్లి పత్రికకు ఎక్కిందని అనుకుంటున్నారు.

**పవన్ కళ్యాణ్ అంటే పిచ్చి అభిమానం : మల్లిఖార్జున్**

ఈ విషయమై జనంసాక్షి మల్లిఖార్జున్ ను సంప్రదించగా, పవన్ కళ్యాణ్ అంటే చిన్నప్పటినుండి పిచ్చి అభిమానమని స్పష్టం చేశారు. పవన్ సార్ సినిమాలు చూడటంతో పాటు ఆయన సందేశాన్ని తూచా పాటిస్తానని అన్నారు. అయితే ఆయనపై ఉన్న అభిమానంతో పెండ్లి పత్రికలలో పవన్ కళ్యాణ్ ఫోటో, జనసేన లోగో వేయడం ఎంతో ఆనందంగా ఉన్నదన్నారు. ఈ విషయంలో ఎవరు ఏమనుకున్నా పట్టించుకోనని మల్లిఖార్జున్ వివరించారు.

## జాతీయస్థాయి అవార్డు తీసుకున్న కృష్ణవేణి పాఠశాల..

**గోదావరిఖని, జనంసాక్షి:**

స్థానిక పారిశ్రామిక ప్రాంతమైన గోదావరిఖని పట్టణంలోని ప్రజలు, పోషకుల ఆదరాభిమానాలతో ముందుకు సాగుతున్న కృష్ణవేణి పాఠశాలలు ఈ విద్యా సంవత్సరం 2025 నకు గాను లీడ్ ఎక్సెన్స్ వారి సౌజన్యంతో నిర్వహించిన జాతీయ స్థాయి లీడ్ శిక్ష అవార్డ్ ను దేశంలోని 8500 లకు పైగా పాఠశాలలు పాలుగొన్నాయి అందులో భాగంగా గోదావరిఖని కృష్ణవేణి పాఠశాలలు జాతీయస్థాయి అవార్డు సాధించడం జరిగినది. కృష్ణవేణి పాఠశాల డైరెక్టర్ మంజుల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూమారుతున్న కాలానికి విద్యా విధానంలో చోటు చేసుకునే మార్పులను ఎప్పటికప్పుడు గమనిస్తూ వాటికి అనుకూలంగా కృషి మరియు ప్రోత్సాహకాన్ని అందించే పాఠశాల కావున శనివారం సాయంత్రం రోజున రాష్ట్ర రాజధాని అయిన హైదరాబాదు గచ్చిబౌలిలోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్లు లీడ్ ఫౌండర్, సి ఈ ఓ సుమిత్ చేతులమీదుగా అందుకోవడం చాలా సంతోషకరం అని తెలియజేస్తూ ఇలాంటి గొప్ప విజయాలను కృష్ణవేణి విద్యాసంస్థలు మరెన్నో సాధించాలని మనసారా కాంక్షిద్దాం.




# మెరుగైన వైద్య సదుపాయాలు, పెన్షన్ రివిజన్ కు సీఎంకు అభ్యర్థన..

**- సింగరేణి విశ్రాంత ఉద్యోగులు..**

గోదావరిఖని, జనంసాక్షి:

సింగరేణి మణి మకుటంలో మరో కలికి తురాయి గా16-04-2025న ఒడిశాలోని నైని కోల్ బ్లాక్‌లో బొగ్గు ఉత్పత్తి ప్రారంభం కొరకు కృషి చేసిన గౌరవనీయులైన ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, సింగరేణి సిఎండి బలరాం అభినందనీయమైన కృషితో పాటు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత రెడ్డి సమర్థవంతమైన నాయకత్వంలో సాధించిన ఈ ఘనత అభినందనీయం. ఈ త్రిమూర్తుల విజన్ తో సింగరేణి కాలరీస్ బొగ్గు ఉత్పత్తి , చారిత్రక పురోగతిని కొనసాగిస్తోంది. సింగరేణి ఒకానొక దశలో నష్టాల బారిన పడినప్పుడు లాభాల బాటలోకి తెచ్చిన విశ్రాంత సింగరేణి ఉద్యోగులు సరైన వైద్య సదుపాయాలు అందక, పింఛను అందక తీవ్ర ఇబ్బందులు పడుతుండటం ఆందోళన కలిగిస్తోంది. కంపెనీ వృద్ధికి గణనీయంగా తోడ్పడినప్పటికీ, ఈ ఉద్యోగులు వారి పదవీ విరమణ తర్వాత జీవితంలో సరైన మద్దతు లేకుండా పోయారు. 07-10-2024న, ప్రజా భవన్‌లో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే, చెన్నూరు డా. వివేక్ వెంకటస్వామి అభ్యర్థన మేరకు ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు వైద్య ప్రయోజనం కోసం 8 లక్షలు బదులుగా 10 లక్షల రూపాయల విలువ గల వైద్య సదుపాయంఇంకా అమలు కాలేదు. ఇంకా, ఆన్ రోల్ మరియు రిటైర్డ్ ఉద్యోగుల ప్రయోజనం కోసం హైదరాబాద్‌లో కార్పొరేట్ స్థాయి ఆసుపత్రి త్వరితగతిన నెలకొల్పాలని, అదనంగా, దివంగత శ్రీ కాకా వెంకటస్వామి గారు ప్రారంభించిన బొగ్గు ఉద్యోగుల కోసం 1998 నాటి పెన్షన్ పథకం గత 27 సంవత్సరాలుగా సమీక్షిం చబడలేదు లేదా సవరించబడలేదు. తత్ఫలితంగా, కోల్ ఇండియా మరియు సింగరేణిలో దాదాపు రెండు లక్షల మంది రిటైర్డ్ ఉద్యోగులకు రూ. కేవలం రూ1,000 నెలవారీ పెన్షన్ పొందు తున్నారు. ఈ అంశాన్ని గౌరవ ఎంపీ శ్రీ గడ్డం వంశీకృష్ణ గారు లోక్‌సభలో పింఛను పెంపుదల అంశాన్ని పలుమార్లు లేవనెత్తినా అవసరమైన చర్యలు తీసుకోలేదు. పైన పేర్కొన్న నేపథ్యంలో, రిటైర్డ్ ఉద్యోగులకు చేసిన వాగ్దానాలను వైద్య సదుపాయాలను అమలు చేసేలా సింగరేణి సిఎండిని తగిన విధంగా ఆదేశించవలసిందిగా కోరుతున్నారు. మన ప్రియతమ ముఖ్యమంత్రిని రేవంతన్న అని ఆప్యాయంగా సంబోధించేలా మీ నాయకత్వం ఎందరికో స్ఫూర్తినిచ్చింది. మీ చురుకైన మద్దతుతో, సింగరేణి విశ్రాంత ఉద్యోగుల దీర్ఘకాలిక ఆందోళనలు స్వస్తి పలికి అన్ని సమస్యలు పరిష్కరించబడతాయని సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు దండంరాజు రామచందర్ రావు, ప్రధాన కార్యదర్శి బుపెల్లి బానయ్య, ఉప ప్రధాన కార్యదర్శి ఆళ వందార్ వేణు మాధవ్, సలహాదారులు టి.ఉమాకర్, ఉపాధ్యక్షులు బంగారి రాజయ్య, కె.బీరయ్య, కోశాధికారి ఎం.విజయ బాబు, సంయుక్త కార్యదర్శులు ఎస్.నర్సింగ్ రావు, గీస కనకయ్య తదితరులు ముఖ్యమంత్రి కి పంపిన లేఖలో తెలిపారు.

## జాతీయ రహదారి సీ.ఎన్.జి పనులు వేగవంతంగా పూర్తి చేయాలి

అన్ని ఏర్పాట్లు పూర్తి చేసామని, ఎఫ్.ఏ.క్యూ ప్రమాణాలు రాగానే కొనుగోలు చేస్తున్నామని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని సత్వరమే కేటాయించిన రైస్ మిల్లులకు తరలించేలా ఏర్పాటు చేశామని అన్నారు. మంథని పట్టణ ప్రాంతంలో మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్ శిక్షణ అందించేందుకు వీలుగా ఏర్పాటు చేస్తున్న ట్రైనింగ్ సెంటర్ 3 రోజులలో పనులు పూర్తి చేసి అందుబాటులోకి తీసుకొని రావాలని అన్నారు. అనంతరం రామగిరి మండలంలోని ఆదివారం పేట గ్రామంలో జరుగుతున్న జాతీయ రహదారి సీ.ఎన్.జి పనులను కలెక్టర్ పరిశీలించి వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు తెలిపారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా సహకార అధికారి శ్రీ మాల, మంథని మున్సిపల్ కమిషనర్ మనోహర్, మంథని తహసిల్దార్ కుమారస్వామి, రామగిరి తహసిల్దార్ సుమన్, ఏడిఎం అంజని, ప్యాక్స్ సీఈఓ అశోక్, ఏపిఎం పద్మ, ఏఈఓ మౌనిక, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రెస్ భవన్ నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని వినతి

**గంభీరావుపేట మే 6 (జనంసాక్షి):**



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలకేంద్రంలో ప్రెస్ భవనం కోసం నిధులు మంజూరు చేయాలని కోరుతూ మండల జర్నలిస్ట్ లు మంగళవారం కేంద్ర మంత్రి బండి సంజయ్ కి వినతి పత్రం అందించారు సమావేశాల నిర్వహణ కు పాత్రికేయులు ఇబ్బంది పదాల్సి వస్తుందని మంత్రికి వివరించారు. మంత్రి సానుకూలంగా స్పందించారు ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షులు పాపగారి యాదగిరి గౌడ్ తోపాటు ఎర్ర శ్రీనివాస్. గాండ్ల రవీందర్, శంకర్ రెడ్డి, శేకర్ రెడ్డి, రమేష్, సాయ్యద్ సాధత్, శ్రీకాంత్, రాజు, చారీ, అర్జునరెడ్డి, మల్లేశం సిరిపురం అంజయ్య పల్లె శ్రీనివాస్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.



**ఓసీపీ.5 ప్రమాదంలో మృతిచెందిన వికాస్ కుమార్ కుటుంబానికి.**

**- రూ.82 లక్షలు ఇచ్చేందుకు అంగీకరించిన యాజమాన్యం..**

**- ఏఐటీయుసి నాయకుల వెల్లడి..**

గోదావరిఖని, జనంసాక్షి:

ఓసిపి.5లో సోమవారం జరిగిన ప్రమాదంలో మృతి చెందిన కాంట్రాక్టు కార్మికుడు వికాస్ కుమార్ కుటుంబానికి 82 లక్షల వరకు నష్ట పరిహారం చెల్లించేందుకు అంగీకారం కుదిరిందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి ఉపాధ్యక్షులు మాదన మహేష్, బ్రాంచి సహాయ కార్యదర్శి రంగు శ్రీను, సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి ఆర్జీ వన్ అధ్యక్షులు ఎం.ఎ.గౌస్ లు ఒక ప్రకటన లో తెలిపారు. మృతుని కుటుంబానికి న్యాయం జరిగే వరకు మృతదేహాన్ని పోస్టుమార్టం చేయొద్దని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మద్దీ ఎల్లా గౌడ్ సోమవారం గోదావరిఖని సింగరేణి ఏరియా హాస్పిటల్ లో పేర్కొన్న విషయం తెలిసిందేనని, మంగళవారం మృతి చెందిన వికాస్ కుమార్ కుటుంబానికి న్యాయం చేయాలని గోదావరిఖని సింగరేణి ఏరియా హాస్పిటల్ లో సోమవారం రాత్రి నుంచి మంగళవారం మధ్యాహ్నం వరకు సింగరేణి యాజమాన్యం సమక్షంలో యూనియన్ నాయకులకు మరియు ఓసిపి 5 పి.సి.పటేల్ కంపెనీ ప్రతినిధులతో చర్చలు జరిగాయని ఇట్టి చర్చల్లో పి.సి.పటేల్ కంపెనీ 42 లక్షలు మరియు ఇన్సూరెన్స్ కింద సింగరేణి యాజమాన్యం భాద్యత తీసుకొని 30 నుంచి 40 లక్షల వరకు నష్ట పరిహారం ఇప్పించేందుకు కృషి చేస్తామని అంగీకారం తెలిపారని వారు పేర్కొన్నారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం చేసిన తర్వాత వికాస్ కుమార్ కుటుంబానికి అప్పజెప్పారు. ఈ చర్చల్లో ఏఐటియుసి తో పాటు వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## పెళ్లిరోజు సందర్భంగా మానసిక వికలాంగులకు అన్నదానం

**సుల్తానాబాద్,మే 06 (జనంసాక్షి) :**



మున్సిపల్ పరిధిలోని పూసాల రోడ్డుకు చెందిన వ్యాపారి పిడుగు పోచాలు యాదవ్ పెళ్లిరోజు పురస్కరించుకొని మంగళవారం స్థానిక మానసిక వికలాంగుల పునరావాస కేంద్రంలో అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి సభ్యులు పకీర్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు గరిగే శ్రీనివాస్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# సంస్థాగతంగా కాంగ్రెస్ బలోపేతానికి కృషి

• యువతకు ప్రాధాన్యం • పదవుల భర్తీలో సమతుల్యత • మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి



**కరీంనగర్ బ్యూరో, మే 06 (జనంసాక్షి) :** సంస్థాగతంగా కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేయడానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని కరీంనగజర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పిలుపునిచ్చారు. మంగళవారం ఎల్.ఎం.డీ కాలనీలో క్యాంపు కార్యాలయం (ప్రజాభవన్)లో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన అధ్యక్షతవహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసేందుకు వీలుగా పార్టీ నూతన కమిటీల ఏర్పాటుకు అధిష్టానం శ్రీకారం చుట్టిందన్నారు. అందులో భాగంగా బ్లాక్, మండల పార్టీ అధ్యక్ష పదవులకు ఆశావహుల నుంచి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందన్నారు. ఆసక్తిగల వారు దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు. పార్టీని పటిష్టపర్చడంలో భాగంగా అవసరమైతే చేర్పులు,మార్పులు తప్పవన్నారు. పదవుల భర్తీలో అన్ని కులాలను పరిగణలోకి తీసుకొని సమతుల్యత పాటిస్తామని, నియాకమాల్లో యువతకు ప్రాధాన్యత ఇస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పార్టీకోసం అందరు కష్టపడి పని చేయాలని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధం కావాలని ఆయన కోరారు. పార్టీని బలహీనపర్చే చర్యలకు ఎవరూ పూనుకోవద్దని ఆయన హితవు పలికారు. ఈ సమావేశంలో టీపీసీసీ పరిశీలకులు నామిండ్ల శ్రీనివాస్, పీసీసీ సభ్యుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సుధగోని లక్ష్మినారాయణ గౌడ్, ఒగ్గు దామోదర్, మండల పార్టీ అధ్యక్షులు బండారి రమేశ్ (తిమ్మాపూర్ ), నందగిరి రవీంద్రచారి(మానకొండూర్), గోపగోని బస్వయ్య గౌడ్ (శంకరపట్నం), ముస్కు ఉపేందర్ రెడ్డి (గన్నేరువరం), ముక్కిస రత్నాకర్ రెడ్డి(బెజ్జంకి), కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి(ఇల్లంతకుంట), బెజ్జంకి మండల పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు పోతరవేణి పోచయ్య ముదిరాజ్, మానకొండూర్, బెజ్జంకి మార్కెట్ కమిటీ చైర్మన్లు మర్రి ఓదెలు యాదవ్, పులి కృష్ణ, వైస్ చైర్మన్లు తిరుమల్ రెడ్డి, నాంపల్లి తిరుపతి, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షులు దూలం దేవేంద్ర(మానకొండూర్), జ్యోతి (ఇల్లంతకుంట), పార్టీ నాయకులు పసుల వెంకట్, గుడిసె అయిలయ్య యాదవ్, లింగాల మల్లారెడ్డి, గోపు మల్లారెడ్డి, మోరపల్లి రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు హార్దిక శుభాకాంక్షలు




**ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు ఠాగూర్**

**గోదావరిఖని, (జనంసాక్షి):** రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎంఎస్ రాజ్ ఠాకూర్ మంగళవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గోదావరిఖని విశ్వభారతి హైస్కూల్ పదవ తరగతి విద్యార్థులకు హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ విద్యా సంవత్సరంలో 582 మార్కులతో టాప్ స్కోరర్గా నిలిచిన విద్యార్థులను మరియు 500పైచిలుకు మార్కులు సాధించిన వారిని అభినందించారు. విద్యార్థులు రానున్న రోజుల్లో ఉన్నత స్థానాల్లో చేరాలని, సమాజానికి స్ఫూర్తిగా నిలవాలని ఆకాంక్షించారు. విద్యారంగంలో ఇటువంటి విజయాలు ప్రతి విద్యార్థిలోనూ నూతన ఉత్సాహాన్ని నింపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# బిజెపిలో పలువురి చేరికలు



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి మే 6 (జనంసాక్షి):** వేములవాడ అర్బన్ మండలం గుర్రంవానిపల్లిలో మంగళవారము బిజెపి అర్బన్ మండల అధ్యక్షుడు బుర్ర శేఖర్గౌడ్ ఆధ్వర్యంలో పలువురు బిజెపిలో చేరారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వేములవాడ నియోజకవర్గ ఇంచార్జి, రాష్ట్ర నాయకులు డా.చెన్నమనేని వికాస్ రావు బీజేపీ జెండాను ఎగరవేశారు. ఏర్పాటుచేసిన కార్యక్రమంలో గ్రామం నుండి పలువురిని బీజేపీలోకి కండువా కప్పారు ఈ సందర్భంగా డాక్టర్ వికాస్ మాట్లాడుతూ ప్రజలందరూ బిజెపివైపు చూస్తున్నారు. రాష్ట్రంలో స్థానిక సంస్థలు ఎప్పుడు ఎన్నికలు వచ్చిన తెలంగాణలో బిజెపి విజయం సాధిస్తుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు సిరికొండ శ్రీనివాస్,జిల్లా కౌన్సిల్ సభ్యులు చింతపల్లి వెంకటేశ్వరరావు, రాకేష్లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## బుద్ధ విహార్ను ప్రారంభించేందుకు ఎమ్మెల్యేకు ఆహ్వానం



**బోధన్, ఏప్రిల్ 6 (జనంసాక్షి) :** సాలూర మండలం హున్స గ్రామంలో ఈనెల 12వ తేదీన ప్రారంభించే బుద్ధ విహార్ కార్యక్రమానికి రావాలని మంగళవారం గ్రామ పెద్దలు ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డిని కోరారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే కార్యక్రమానికి వస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి డెలిగేట్ గంగాశంకర్, నరేందర్ రెడ్డి నాగేశ్వరరావు, బోధన్ మార్కెట్ కమిటీ చైర్మన్ చీల శంకర్, గ్రామ అధ్యక్షులు శంకర్, మాజీ ఉపసర్పంచ్ హనుమంతు, రమేష్, గౌతమ్, పీరాజి, వీరప్ప మహారాజ్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రామాలయంలో అదనపు గదులను ప్రారంభించిన ఎమ్మెల్యే





**బోధన్, మే 6 (జనంసాక్షి) :** బోధన్ పట్టణంలోని శక్కర్ నగర్ శ్రీ రామ ఆలయం అభివృద్ధి కొరకు 10 లక్షల రూపాయల నిధులు మంజూరు చేస్తున్నట్లు బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అన్నారు. మంగళవారం శ్రీ రామాలయం ఆలయానికి విచ్చేసి సీతారాములను దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ రామాలయ కమిటీ సభ్యులు నిర్మించిన వసతి గృహాలను సందర్శించి ఆలయ ప్రాంగణంలోని రెండు అదనపు గదులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, శ్రీ రామాలయ అభివృద్ధి కొరకు 10 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. వసతి గృహాలలో నివాసం ఉంటున్న వారు ప్రతినెల అద్దె బకాయిలు చెల్లించి ఆలయ అభివృద్ధి కొరకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బోధన్ ఏసిపి శ్రీనివాస్, తహశీల్దార్ విఠల్, టిపిసిసి డెలిగేట్ గంగాశంకర్, డిసిసిబి చైర్మన్ రమేష్ రెడ్డి, అరికెల నర్సారెడ్డి, గ్రంథాలయ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, నాయకులు బిల్ల రామ్మోహన్, శరత్ రెడ్డి, దామోదర్, విష్ణువర్ధన్ రెడ్డి, నరేందర్ రెడ్డి,మిర్ నజీర్ అలీ, సాయి కృష్ణ, ఆలయ కమిటీ ప్రతినిధులు వెంకటేశ్వర శర్మ, లక్ష్మణ్ గుప్తా, శంకర్, రామరాజు, గజానంద్, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధిగా కదిరే స్వామి గౌడ్ నియామకం



**ముస్తాబాద్ మే 6(జనంసాక్షి):** పార్లమెంటులో బిసి టైగర్ రాజ్యసభ సభ్యులు జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధిగా శ్రీ కదిర స్వామి గౌడ్ మద్దికుంట మండల ముస్తాబాద్ జిల్లా రాజన్న సిరిసిల్ల జిల్లా గారిని నియామకం చేయనైనది ఈ సందర్భంగా స్వామి గౌడ్ మాట్లాడుతూ నన్ను రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియామకం చేసినందుకు కృష్ణయ్యకు మనీలా వెంకటేష్ జాతీయ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్కు కృతజ్ఞతలు తెలిపారు. నాపై ఉంచిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించి సంఘం అభివృద్ధి కోసం నిరంతరం ఆర్ కృష్ణయ్య చేసే ఉద్యమాలలో పనిచేస్తానని తెలిపారు ఇట్టి కార్యక్రమంలో రాష్ట్ర బాధ్యులు మల్లేష్ జిల్లపల్లి అంజు రాజేందర్ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు

# సింగరేణి యాజమాన్యానికి సమ్మె నోటీసు




**గోదావరిఖని, (జనంసాక్షి):** కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ మే 20న దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని దేశ వ్యాప్తంగా అన్ని కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపు మేరకు సింగరేణి లో కూడా ఒక రోజు టోకెన్ సమ్మె ను చేసేందుకు డిమాండ్లతో కూడిన సమ్మె నోటీసు ను మంగళవారం కొత్తగూడెం హెడ్ ఆఫీస్లో సింగరేణి జనరల్ మేనేజర్ (పర్సనల్, పి.ఎం.%డ%ఐ.ఆర్) కవితా నాయుడు కు గుర్తింపు సంఘం ఏఐటియుసి నాయకులతో కలిసి అందజేయడం జరిగిందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ ఒక ప్రకటన లో తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను రద్దు చేస్తూ నాలుగు లేబర్ కోడ్ లుగా మార్చడాన్ని వ్యతిరేకిస్తూ దేశంలో ఉన్న అన్ని కార్మిక సంఘాలు కలిసి మే 20 న దేశవ్యాప్త సమ్మె కు పిలుపు నిచ్చాయని ఆయన పేర్కొన్నారు. అందులో భాగంగా సింగరేణి లో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల్ని జోడిస్తూ యాజమాన్యం కు సమ్మె నోటీసు ను అందజేయడం జరిగిందని, సింగరేణి లో పని చేస్తున్న కార్మిక వర్గం మే 20న జరిగే ఒక రోజు టోకెన్ సమ్మె ను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, 1931 లో నిజాం ప్రభుత్వం చేసిన ఒప్పందం మేరకు గోదావరి పరివాహక ప్రాంతాల్లో ఉన్న బొగ్గు బ్లాక్ లను సింగరేణి కి కేటాయించాలని, సింగరేణిలో ప్రతిపాదిత బొగ్గు బ్లాక్ల వేలాన్ని రద్దుచేసి సింగరేణికి కేటాయించాలని, సింగరేణిలో ఏ పద్ధతిలోనైనా ఎలాంటి పరిస్థితుల్లో కూడా ప్రైవేటీకరణ చేయరాదని, ఫిబ్రవరి 7, 2003 ఒప్పందం ప్రకారం గనులను సింగరేణి యాజమాన్యం నిర్వహించాలని,సింగరేణిలో కార్మికులకు సొంత ఇంటి పథకం అమలు చేయాలని, స్కీం కార్మికులకు జాతీయ కనీస వేతనం 26 వేల రూపాయలు చెల్లించాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కాంట్రాక్టు కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, అసంఘటిత రంగ కార్మికుల తో సహా అన్ని వర్గాల కార్మికుల కు 9000/- వేల రూపాయలు కనీస పెన్షన్ అమలు చేసి సామాజిక భద్రత కల్పించాలని , బోనస్, గ్రాట్యుటీ పరిమితులను తొలగించి పెంచాలని, సింగరేణి లో కాంట్రాక్టు కార్మికులను క్రమబద్ధీకరణ చేయాలని తదితర సమస్యలపై సమ్మె నోటీసు ను అందజేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. కనుక ఈ నెల 20 న జరిగే దేశ వ్యాప్త సమ్మె ను సింగరేణిలో కార్మిక వర్గం జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు ప్రధాన కార్యదర్శి మిర్యాల రంగయ్య, ఉప ప్రధాన కార్యదర్శులు వై.వి.రావు, మడ్డి ఎల్లా గౌడ్, కే.సారయ్య, కందికట్ల వీరభద్రం, ముస్కె సమ్మయ్య, కేంద్ర కార్యదర్శి వంగ వెంకట్, నాయకులు రమణమూర్తి, మల్లికార్జున్, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ముస్తాబాద్‌లో సమ్మర్ క్యాంప్ ప్రారంభం



**ముస్తాబాద్ మే 6 (జనంసాక్షి):** డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్, తెలంగాణ స్టేట్ వారి ఆదేశానుసారం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ముస్తాబాద్‌లో ఆరవ తరగతి నుండి తొమ్మిదవ తరగతి వరకు చదువుతున్నటువంటి విద్యార్థిని విద్యార్థుల కొరకు సమ్మర్ క్యాంపు ప్రారంభించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంబటి రవీందర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ క్యాంప్‌లో విద్యార్థులకు ప్రతిరోజూ ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు వివిధ రకాల అంశాలైన డ్రాయింగ్, గార్డెనింగ్, వివిధ రకాల డాన్సులు, యోగా, అందమైన చేతి వ్రాత, క్రీడలైన వాలీబాల్, చెస్, క్యారమ్స్, మరియు లూడో తదితర అంశాలపైన శిక్షణ ఇవ్వబడునని తెలిపారు .ఇట్టి సదవకాశాన్ని విద్యార్థినీ విద్యార్థులు ఉపయోగించుకోవాల్సిందిగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు తెలిపారు.

## సమ్మర్ క్యాంపును సద్వినియోగం చేసుకోండి



మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి

**రుద్రంగి మే 6(జనంసాక్షి):** రుద్రంగి మండల కేంద్రంలో గల స్థానిక జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో మంగళవారం సమ్మర్ క్యాంపు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రుద్రంగి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుకల తిరుపతి హాజరై మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి సమ్మర్ క్యాంపులు వినియోగించుకొని ప్రభుత్వం ప్రవేశపెట్టిన సమ్మర్ క్యాంపును విద్యార్థిని విద్యార్థులు వినియోగించుకొని యోగ మరియు ఆటలు వివిధ రకాల క్రీడల్లో పాల్గొని మానసిక ఉల్లాసాన్ని పెంపొందించుకొని ఉన్నతమైన ప్రతిభ సాధించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కే.సమ్మిరెడ్డి గారు మండల విద్యాధికారి రామకృష్ణ, అమ్మ ఆదర్శాల పాఠశాల కమిటీ చైర్మన్. కల్పన మరియు పాఠశాల ఉపాధ్యాయులు గడప వేణు కుమార్ గారు మరియు సమ్మర్ క్యాంపు ప్రత్యేక శిక్షకులు, దరిపల్లి రవి, అక్కెనపల్లి దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

## గాలి కుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని ప్రారంభించిన కేకే



**ముస్తాబాద్ మే 6 (జనంసాక్షి):**
ముస్తాబాద్ మండలంలోని నామాపూర్ గ్రామంలో జాతీయ ఉచిత కాలికుట్టు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని ప్రారంభించిన సిరిసిల్ల ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గ్రామంలో ఉచిత పశువుల క్యాంపులు ఏర్పాటు చేసి ఉచిత మందులతో పాటు టీకాలు వేయడం జరుగుతుంది ఈ అవకాశాన్ని మండలంలోని రైతులందరూ సద్వినం చేసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో పశువుల డాక్టర్ నిఖిల, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి ,కొండం రాజిరెడ్డి, విష్ణు, కరెడ్ల కొండల్ రెడ్డి ,శీల ప్రశాంత్, బొప్ప నర్సింలు, కాంపౌండర్ తిరుపతి, పశు వైద్యుల గోపాలమిత్ర సంఘ మిత్రులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు

## విద్యుత్ పనులలో భద్రత ఎంతో ముఖ్యం : ట్రాన్స్కో డిఈ ముక్తార్



**ఎడపల్లి, మే 6 (జనంసాక్షి):** విద్యుత్ పనులలో విద్యుత్ సిబ్బందితోపాటు గృహ వినియోగదారులు సైతం భద్రతతో పనిచేయాలని ట్రాన్స్కో డివిజనల్ ఇంజనీర్ ముక్తార్ స్పష్టం చేశారు. బోధన్ సబ్ డివిజన్ పరిధిలోని ఎడపల్లి ట్రాన్స్కో ఏడి ఆధ్వర్యంలో మంగళవారం ఎడపల్లి మండల కేంద్రంలో భద్రత వారోత్సవాలలో భాగంగా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డిఈ మాట్లాడుతూ, విద్యుత్ సిబ్బంది విద్యుత్ పనులు చేసేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించడంతో పాటు చేతులకు తొడుగులు తప్పక ధరించాలని ఆయన అన్నారు. విద్యుత్ పనుల పరిసరాలలో పనిచేసే సమయంలో విద్యుత్ ప్రవాహం ఉందా లేదా అని నిర్ధారించుకున్న తర్వాతనే పనులు ప్రారంభించాలని ఆయన అన్నారు. గృహ వినియోదారుల సైతం విద్యుత్ విషయంలో ఎలాంటి తప్పిదాలకు తావివ్వకుండా సేఫ్టీ నియమాలు పాటించాలన్నారు. ప్రభుత్వం మరణించిన వారికి ఎక్స్ గ్రేషియా చెల్లిస్తున్నప్పటికీ పోయిన ప్రాణం తిరిగి రాదనే విషయాన్ని ప్రతి ఒక్కరు గమనించాలన్నారు. భద్రత నియమాలను ప్రతి ఒక్కరూ పాటించినప్పుడే ఇలాంటి ప్రమాదాలు దరిచేరవని డీఈ ముక్తార్ వివరించారు. ఈ కార్యక్రమంలో ఏడి ప్రభాకర్, ఎడపల్లి ఏఈ కిషోర్ రెడ్డి, ఏఈలు మగ్దుమ్ అలీ, మారుతి, లైన్ ఇన్స్పెక్టర్లు శివ ప్రసాద్, సత్యనారాయణ, మురళి, పాష, లైన్మెన్లు రొట్టె పవన్, సాయిబాబా, బాలరాజ్, గంజయ్య, సిబ్బంది గణేష్, లక్ష్మణ్, నవీన్, నవీన్ గౌడ్, శంకర్ రెడ్డి, అశోక్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## రొంపికుంట గ్రామ అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలి

- మంత్రి శ్రీధర్ బాబుకు వినతి పత్రం



**పెద్దపల్లి (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా కమాన్‌పూర్ మండలం రొంపికుంట గ్రామ అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు భద్రపు శంకర్ రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబును కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. సబితం గ్రామం నుంచి ఎల్కలపల్లి వరకు డబల్ రోడ్డు నిర్మాణం చేపట్టాలని, తెనుగుపల్లె పల్లె చెరువు కట్టపై సిసి రోడ్డు నిర్మాణం చేపట్టాలని, రొంపికుంట గ్రామంలో కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేపట్టాలని, అలాగే గ్రామంలో ఇంకా మిగిలిన వీధుల్లో ఇంటర్నల్ సిసి రోడ్ల నిర్మాణం కొరకు నిధులు మంజూరు చేయాలని మంత్రి శ్రీధర్ బాబును వినతి పత్రం ద్వారా కోరినట్లు భద్రపు శంకర్ తెలిపారు. తన వినతి పట్ల మంత్రి శ్రీధర్ బాబు సానుకూలంగా స్పందించినట్లు ఆయన పేర్కొన్నారు.

## పేదలకు అండగా మంత్రి శ్రీధర్ బాబు




**మంథని, (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్రమల, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సీఎంఆర్ఎఫ్ ద్వారా మంథని నియోజకవర్గ పరిధిలోని మంథని మండలం పుట్టపాక (నగరంపల్లి) గ్రామానికి చెందిన ఎండి షాకీర్ హుస్సేన్ 2.50 లక్షలు ఎల్ఓసి మంజూరుచేసి ఇప్పించారు. షాకీర్ హుస్సేన్ నిమ్స్ ఆస్పత్రిలో అనారోగ్యంతో చేరి చికిత్స పొందుతున్నట్లు సహాయం కొరకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకి తెలుపగా వెంటనే సీఎం సహాయనిధి ద్వారా వైద్యఖర్చుల నిమిత్తం వీరికి 2.50 లక్షలు మంజూరు చేయించారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆస్పత్రి సహాయకుడు మంగళవారం వారికి ఎల్ఓసి మంజూరు కాపీని హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఎల్ఓసి మంజూరు చేయించిన మంత్రి శ్రీధర్ బాబుకు సదరు బాధిత కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు.

## మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాలతో ముల్కలపల్లిలో రేషన్ బియ్యం పంపిణీ కేంద్రం ఏర్పాటు




**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా కమాన్‌పూర్ మండలంలోని జూలపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని ఆమ్లెట్ విలేజ్ ముల్కలపల్లి గ్రామంలో రేషన్ బియ్యం పంపిణి కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఇంతకు ముందు ముల్కలపల్లి గ్రామస్తులు రేషన్ సరుకుల కోసం ఆదర్శన గర్ కు రావాల్సి ఉండేది. రేషన్ దుకాణం దూరంగా ఉండడంతో ఇబ్బందులు పడేవారు. ప్రస్తుతం మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్లడంతో ముల్కలపల్లిలో పంపిణి కేంద్రం ఏర్పాటు చేయాలని రెవెన్యూ అధికారులకు ఆదేశాలు జారీ కావడంతో ఏర్పాటు చేశారు. అర్హులైన తెల్ల రేషన్ కార్డుదారులకు బియ్యం పంపిణి చేస్తున్నారు. రేషన్ బియ్యం కోసం జూలపల్లి ఆదర్శ నగర్ వెళ్లకుండా తమ గ్రామంలోనే బియ్యం పంపిణీ కేంద్రాన్ని ఏర్పాటు చేయించిన మంత్రి శ్రీధర్ బాబుకు ములకలపల్లి వాసులు కృతజ్ఞతలు తెలియజేశారు.



## బోధన్ పట్టణ ఎంఐఎం అధ్యక్షునిగా ఇలియాస్

**బోధన్, మే 6 (జనంసాక్షి) :** బోధన్ పట్టణ ఎంఐఎం పార్టీ అధ్యక్షునిగా ఇలియాస్ ను నియమిస్తూ మంగళవారం పార్టీ అధిష్టానం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు పార్టీ జిల్లా ఇంచార్జి అహ్మద్ బలాల బోధన్ పట్టణ ఎంఐఎం పార్టీ అధ్యక్షునిగా ఇలియాస్ ను నియమిస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు ఇలియాస్ మాట్లాడుతూ, ఎంఐఎం పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు.

## బిజెపిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తిపై స్టేషన్లో ఫిర్యాదు




**కథలాపూర్, మే 6,(జనంసాక్షి):** కథలాపూర్ మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిన్న జరిగిన కార్యక్రమం (భారతదేశంలో అక్రమంగా నివసిస్తున్న పాకిస్తాన్ జాతీయులను వెంటనే దేశం నుండి పంపించాలని) ఎంఆర్ఓకి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. కార్యక్రమం అనంతరం మన కార్యకర్త ఫేస్బుక్‌లో పోస్ట్ చేయడం జరిగింది దీనికి కౌంటర్ పోస్టుగా మన కథలాపూర్ మండలంలోని ఒక గ్రామానికి చెందిన వ్యక్తి “బీజేపీ పార్టీ “పైన అసభ్యకరంగా కామెంట్ చేయడం జరిగింది కావున ఈ విషయమై ఈరోజు కథలాపూర్ పోలీస్‌స్టేషన్‌లో ఆ వ్యక్తిపైన పిర్యాదు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు మల్యాల మారుతి,కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు కోడిపెల్లి గోపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు కంటే సత్యనారాయణ ఎడమల వినోద్ రెడ్డి, గాందారి శ్రీనివాస్,బద్రి సత్యం, కాసోజీ ప్రతాప్, జిల్లా కౌన్సిల్ సభ్యులు కథలాపూర్ మహేష్, యాటాకర్ల అశోక్,తెడ్డు మహేష్, జీవన్ రెడ్డి, గంగాధర్, శ్రీకర్, మహేష్, ప్రమోద్, రాజేష్, మహేష్, తుమ్మనపల్లి.మహేష్, పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శులతో ఎంపీడీవో సమీక్ష సమావేశం



**నాగిరెడ్డిపేట,మే 6 (జనంసాక్షి):** మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం పంచాయతీ కార్యదర్శులతో స్థానిక ఎంపీడీవో ప్రభాకర్ చారి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో ప్రభాకర్ చారి మాట్లాడుతూ గ్రామాలలో రాజీవ్ యువవికాసం పథకం కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల దరఖాస్తు ఫారంలో స్వీకరించి సర్వే నిర్వహించాలని కార్యదర్శులకు సూచించారు. గ్రామాలలో వేసవి నీటి ఎద్దడి రాకుండా తగిన చర్యలు ఏర్పాటు చేయాలనన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడవో కార్యాలయం సిబ్బంది జూనియర్ అసిస్టెంట్ అతినారపు అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## వైద్యాధికారి సమ్మె నోటీసు ఇచ్చిన ఆశా కార్యకర్తలు

చిగురుమామిడి, 06(జనం సాక్షి)
దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె ఈనెల 20వ తేదీ నుండి జరగనున్న నేపథ్యంలో చిగురుమామిడి మండల ఆశ కార్యకర్తలు కూడా సమ్మెలో భాగంగా మండల వైద్యాధికారి ప్రిసిల్లాకు సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి మారేళ్ల శ్రీలత మాట్లాడుతూ ఆశా కార్యకర్తలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి జీతభత్యాలు ఇవ్వాలని, అనుభవం ఆధారంగా నర్సింగ్ ఉద్యోగాలలో ప్రాధాన్యం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు నాగేల్లి పద్మ, కార్యదర్శి బొయిని ప్రియాంక, శ్వేత, సుజాత,లక్ష్మి,కవిత, పూజ, తార, సరోజాన. తదితరులు పాల్గొన్నారు.

# నిజమైన లబ్ధిదారులను గుర్తించి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వండి

**నాగిరెడ్డిపేట్, మే 6 జనంసాక్షి:**
మండలంలోని వదలపర్తి గ్రామానికి కొంతమంది గ్రామస్తులు నిజమైన లబ్ధిదారులను గుర్తించి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని కోరుతూ స్థానిక ఎంపీడీవో ప్రభాకర్ చారికి ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వదలపర్తి గ్రామస్తులు ఇందిరమ్మ ఇండ్ల మంజూరుకు అర్హులైన పూరి గుడిసె పూర్తిగా ఇండ్లు లేనివారిని గుర్తించి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఇంతకుముందు రెండుసార్లు జారీ చేసిన గృహలక్ష్మి పథకంలో భాగంగా నిజమైన లబ్ధిదారులు లేరని కావున ఇప్పుడు ఎంపీడీవో ప్రభాకర్ చారి వదల్పర్తి గ్రామంలో గ్రామ సభ ఏర్పాటు చేసి మరొకసారి సర్వే చేయించి నిజమైన లబ్ధిదారులను గుర్తించే వరకు ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి వదలపర్తి గ్రామంలో ఎటువంటి పనులను



ప్రారంభించకూడదని కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు. మీరు ఇప్పటివరకు జారీ చేసిన లబ్ధిదారుల్లో చాలామందికి ఇండ్లు ఉన్నవారికి కేటాయించడం జరిగిందని కావున వారి స్థానంలో నిజమైన లబ్ధిదారులను గుర్తించాలని ఎంపీడీవో ప్రభాకర్ చారిని కోరుతూ వినతి పత్రాన్ని వదలపర్తి గ్రామస్తులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు దుర్గాప్రసాద్,గ్రామస్తులు లక్ష్మీనారాయణ,యాదయ్య, రామయ్య,శ్రీనివాస్ రావు, బాలయ్య,మీనా,సునీత, తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ పరివార్ ఆధ్వర్యంలో 5 నిరుపేద కుటుంబాలకు చేయూత

గోదావరిఖని, జనంసాక్షి:
స్థానిక అమ్మ పరివార్ స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వహించే గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమంలో భాగంగా చిన్నారి చిట్టెటి మోక్ష్ ఆర్విక్ రెడ్డి జన్మదిన సందర్భంగా చిన్నారి యొక్క నానమ్మ తాతయ్య సునీత-శ్రీనివాస్ రెడ్డి గారు, తల్లిదండ్రులు విక్రమ్ రెడ్డి-సౌమ్య దంపతులు అమ్మ పరివార్ నిర్వహించే "గిఫ్ట్ ఏ స్మైల్" కార్యక్రమంలో భాగంగా 5 నిరుపేద కుటుంబాలకు, నెలకి సరిపడా నిత్యావసర సరుకులు,26 కిలోల బియ్యం బ్యాగును ఒక్కొక్కరికి సుమారు 2500 రూపాయల సామాగ్రిని ఈరోజు గోదావరిఖని విట్టల్ నగర్ లోగల అమ్మ పరివార్ స్వచ్ఛంద సేవా సంస్థ కార్యాలయంలో అందజేశారు.
అదేవిధంగా అమ్మ పరివార్ స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వహించే నిత్య అన్నదాన సేవా కార్యక్రమాలకు వారి వంతు సహాయంగా 50 కిలోల రైస్ బ్యాగ్ ను, కిరాణా సామాగ్రిని అందజేశారు.
ఈ సందర్భంగా మోక్ష్ ఆర్విక్ రెడ్డి కుటుంబ సభ్యులు మాట్లాడుతూ...
చిన్నారి జన్మదిన వేడుకతో ఇలా ఎంతోమంది పేద కుటుంబాల్లో సంతోషాన్ని నింపడం వారికి ఎంతో ఆనందాన్ని కలిగించిందని అమ్మపరివార్ సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని వారు తెలియజేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో అమ్మ పరివార్ సంస్థ దాత మీసాల సతీష్ కుమార్, సంస్థ నిర్వాహకులు, నాగరాజు, సిబ్బంది కరణ్, తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ రాజకీయ పునరీకరణలో ప్రతి ఒక్కరు ముందు ఉండాలి

## కొత్త,పాత కార్యకర్తలతో పార్టీ పునర్నిర్మాణం జరగాలి..

## బ్లాక్-1 ముఖ్య కార్యకర్తల సమావేశంలో నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి



**సిరిసిల్ల,ముస్తాబాద్ మే 6 జనంసాక్షి:** సిరిసిల్ల నియోజకవర్గం కాంగ్రెస్ బ్లాక్-1 ముఖ్య కార్యకర్తల సమావేశం తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని మార్కండేయ దేవస్థానంలో మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్ కుమార్, జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దేవరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి, జిల్లా పరిశీలకులు చైతన్య కృష్ణారెడ్డి,మహమ్మద్ కాజా ఫక్రుద్దీన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పది సంవత్సరాల బిఆర్ఎస్ ప్రభుత్వంలో దుష్ట దుహంకార పాలనకు ప్రజలు చరమగీతం పాడారని అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియా గాంధీ రుణం తీర్చుకోవాలని ఉద్దేశంతో తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి పాదయాత్రతో ప్రజల్లో ధైర్యం వచ్చి బిఆర్ఎస్ పార్టీకి పట్టం కట్టకుండా కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజా ఆశీస్సులతో ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని అన్నారు. పార్టీ పునర్నిర్మాణం జరిగే సందర్భంలో రాజకీయ పునరీకరణలో భాగంగా పార్టీ నూతన ఉత్సాహంతో పునర్జీవనం పోసుకుంటుందని తెలిపారు. వ్యక్తిగత భేదాలకు పోకుండా పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ కష్టకాలంలో అండగా ఉన్న వారిని కాపాడుకుంటూనే కొత్తవారికి సముచిత స్థానాన్ని కల్పిస్తామని వెల్లడించారు. సిరిసిల్లలో చేనేత రంగానికి సుమారు 250 కోట్ల బకాయిలను ప్రభుత్వం విడుదల చేసి నేతన్నకు అండగా నిలిచిందని అన్నారు. ప్రాంతీయతత్వంతో బిఆర్ఎస్ మతతత్వంతో బిజెపి పార్టీలు ప్రజలను మోసం చేస్తూ వస్తున్నాయని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి ప్రతిపక్ష పార్టీలను ఎండగట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, ఏఎంసి వైస్ చైర్మన్ నేరెళ్ల నర్సింగం గౌడ్ ,సిరిసిల్ల పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్, ముస్తాబాద్ మండల అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి, బాలరాజు, చక్రధర్ రెడ్డి, గోనె ఎల్లప్ప, మడుపు శ్రీదేవి, చుక్క శేఖర్, లింగాల భూపతి తదితరులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




## పదిలో మురిసిన ఇందూరు కుసుమాలు

### రాష్ట్రస్థాయిలో ర్యాంకు సాధించిన టి సంజన

**బోధన్, మే 6 ( జనంసాక్షి ) :**
బోధన్ పట్టణ శివారులోని ఇందూరు మోడల్ పాఠశాల విద్యార్థులు పదవ తరగతి పరీక్ష ఫలితాలలో మెరుగైన ఫలితాలు సాధించి రాష్ట్రస్థాయిలో మార్కులు సాధించారు. ఈ మేరకు బోధన్ మండలం పెగడాపల్లి గ్రామానికి చెందిన మధ్యతరగతి కుటుంబ సభ్యులు అయిన రామయ్య శ్యామల దంపతుల కూతురు టి సంజన రాష్ట్ర స్థాయిలో 600 మార్కులకు గాను 588 మార్కులు సాధించి ఇందూరు మోడల్ పాఠశాలతో పాటు బోధన్ పట్టణానికి వన్నె తెచ్చారు. విద్యార్థుల విజయ పరంపరలో ఇందూరు మోడల్ పాఠశాల కరస్పాండెంట్ కొడాలి కిషోర్ పాత్ర కీలకంగా ఉందనడంలో ఎలాంటి సందేహం లేదు. ప్రైమరీ పాఠశాల నుండి మొదలుకొని పదో తరగతి విద్యార్థుల వరకు ప్రత్యేక దృష్టిసారించడంతో పాటు ఆయా సబ్జెక్టుల్లో వెనుకబడి ఉన్న విద్యార్థులను గుర్తించి వారికి ప్రత్యేక తరగతులను ఏర్పాటు చేస్తూ వారిలో మనోధైర్యాన్ని ఇవ్వడంలో కొడాలి కిషోర్ ప్రత్యేక దృష్టి సారించారని చెప్పవచ్చు. దాంతోనే గత పదవ తరగతి పరీక్ష ఫలితాలలో రాష్ట్రస్థాయిలో టి సంజన 588 మార్కులు, ఎం ఐశ్వర్య 582, జె సంజన 572, కీర్తన 567 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో గుర్తింపు సాధించారు. ఈ సందర్భంగా కొడాలి కిషోర్ మాట్లాడుతూ, పదవ తరగతి పరీక్ష ఫలితాలలో మెరుగైన ఫలితాలు సాధించిన ప్రతి ఒక్క విద్యార్థికి అభినందనలు తెలిపారు. ఇందుకు తోడ్పడిన ఇందూరు మోడల్ పాఠశాల అధ్యాపక బృందం తో పాటు విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మా పాఠశాల పై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా మున్ముందు సైతం మెరుగైన ఫలితాలను అందిస్తామని కొడాలి కిషోర్ జనంసాక్షి తో వివరించారు.

# చందుర్తి నుండి మోత్కరావుపేట రోడ్డు నిర్మాణం పనులు పూర్తయ్యేది ఎప్పుడో?

రవాణా భారంతో పాటు సమయం వృధా అవుతుంది. గతంలో మాజీ జెడ్పి చైర్ పర్సన్ తుల ఉమా స్వస్థలం కావడంతో పనుల కొరకై తీవ్ర ప్రయత్నాలు చేశారు. పూర్తిస్థాయిలో అటవీ శాఖ అనుమతులను రాకపోవడంతో పనులు జరగలేదు. మోత్కరావుపేట మాజీ సర్పంచ్ దుంపేట లక్ష్మి నరసయ్య మహాశివరాత్రి దర్శనం కొరకై మేడిపల్లి మండల ప్రజలకు రవాణా అనువుగా ఉండటం కొరకై కోరుట్ల డిపో నుండి వేములవాడ రాజరాజేశ్వరుని దర్శనం కొరకై వయా మోత్కరావుపేట మీదుగా వెళ్ళుట కొరకై అటవీ శాఖలోని రోడ్డు మరమ్మతు పనులను స్వతగా చేపట్టారు. బిఆర్ఎస్ హయాంలో బస్సు ప్రయాణాలు కేవలం మహాశివరాత్రి సందర్భంగా భక్తుల కొరకై మండల ప్రజల సౌకర్యార్థమై తాత్కాలికంగా బస్సులను నడిపించారు. అనంతరం కాంగ్రెస్ గత పాలకులు ఆధ్వర్యంలో శంకుస్థాపన చేసిన శిలాఫలకానికి పలు విధాలుగా వినూత్న రీతిలో వినతి పత్రాలను అందజేశారు. అనంతరం మహా పాదయాత్ర భీమారం మండలం నుండి మోత్కరావుపేట శిలాఫలకం వరకు అప్పటి నాయకులు జీవన్ రెడ్డి, ఆది శ్రీనివాస్, పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో పాదయాత్ర చేపట్టి కాంగ్రెస్ శ్రేణుల ఆధ్వర్యంలో బహిరంగ సభను నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే చెందుర్తి నుండి మోత్కరావుపేట రోడ్డు పనులను చేపడతామని సభా వేదిక లో భాగంగా హామీ ఇచ్చారు. ప్రస్తుతం పట్ట భద్రుల ఎమ్మెల్సీ పదవీకాలం ముగియడంతో అధికారంలో ఉన్న వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వంలో కీలక హోదాలో ఉన్నారు. వేములవాడ ఎమ్మెల్యే సంబంధిత అటవీ శాఖ అధికారితో సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సంబంధిత సిరిసిల్ల జిల్లా అటవీ శాఖ బృందం ఆధ్వర్యంలో చందుర్తి నుండి మోత్కరావుపేట వరకు ఆటవిక అనుమతులు రోడ్డు నిర్మాణ పనుల కొరకై క్షేత్రస్థాయిలో పర్యటనలు చేసిన నేటి వరకు ఎలాంటి పనులు అటవీలో చేపట్టకపోవడం వెనక రహస్యం ఏమిటని మండల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ప్రధాన సమస్య అయిన మోత్కరావుపేట నుండి చందుర్తి వరకు రోడ్డు నిర్మాణ పనుల జరగకపోవడంతో వేసవిరీత్య పనులు చేపట్టకపోవడం శోచనీయమని విద్యావేత్తలు రాజకీయ నాయకులు ప్రశ్నిస్తున్నారు? గతంలో జగిత్యాల నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు జీవన్ రెడ్డి రైకల్ మండలం బోర్నపల్లి వంతెన నిర్మాణంలో భాగంగా మండల కేంద్రంలో బహిరంగ సభలో కెసిఆర్ అప్పటి ముఖ్యమంత్రిని సభా వేదికంగా బోర్నపల్లి నుండి మేడిపల్లి మండలం వరకు రెండు వరుస రహదారుల నిర్మాణం పనులు చేపట్టాలని వయా మోత్కరావుపేట మీదుగా వేములవాడ నుండి హైదరాబాద్ వరకు దూర ప్రాంతం తగ్గుతుందని కోరగా అప్పటి తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ సానుకూలంగా స్పందించి వెంటనే బోర్నపల్లి నుండి మేడిపల్లి వరకు రెండు వరుస రహదారుల నిర్మాణానికి శంకుస్థాపన పనులు జరిగే విధంగా మంజూరు కొరకై కృషి చేశారు. పనులు పూర్తి చేశారు. ప్రస్తుతం రెండు వరుస రహదారుల నిర్మాణం మేడిపల్లి మండల కేంద్రం నుండి దేశాయిపేట గ్రామ చివర శివారులో వరకు మాత్రం పూర్తికాగా పూర్తిస్థాయిలో పనులు జరిగేలా చూడాలని మండల ప్రజలు ఎమ్మెల్యే ఎంపీని, కోరుచున్నారు. ఏది ఏమైనా అటవీశాఖ అనుమతుల జారి లో పూర్తిస్థాయిలో అనుమానాలు రేకెత్తించడంలో ప్రజలు గందరగోల పరిస్థితిలో పడ్డారు. గత మహా శివరాత్రి సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం మోత్కరావుపేట నుండి చందుర్తి వరకు పూర్తిస్థాయిలో వాహనాలకు వెళ్లే విధంగా తాత్కాలిక చర్యలు చేపట్టకపోవడం, బస్సులను ఏర్పాటు చేయకపోవడం విడ్డూరంగా ఉందని ప్రజలు బాహ్యంగానే చర్చించుకున్నారు. మార్గమధ్యలో బ్రిడ్జి నిర్మాణ పనులు, చందుర్తిలో చెరువు ఎక్కువ నీటితో ఉండడంవల్ల ప్రస్తుతం ద్విచక్ర వాహనాలు మరొక మార్గం గుండా, ప్రమాదకరంగా భయభ్రాంతులతో ప్రయాణాలు సాగిస్తున్నారు. మహా పాదయాత్ర మహాపాదయాత్ర కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేసిన ఫలితం అధికారం కోసమేనా? రోడ్డు నిర్మాణ పనులు జరిగే నా? అటవీ శాఖ అనుమతులు జరిగేనా? అన్నట్లుగా మండల ప్రజలు తీవ్ర అసహనంతో ఉన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉన్న మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ స్పందించాలని ప్రజల్లో ఉన్న సందేహాన్ని చెందుర్తి నుండి మోత్కరావుపేట రెండు వరస రహదారుల నిర్మాణం పనుల్లో అటవీశాఖ అనుమతులు ఎంత మేరకు జరిగాయో నివృత్తి చేయాలని, వేసవిరీత్య అటవీశాఖ ఆధ్వర్యంలో అనుమతుల మేరకు రెండు వరస రహదారుల నిర్మాణ పనులను పూర్తిస్థాయిలో చేపట్టే విధంగా ప్రభుత్వపరంగా కృషి చేయాలని ఆయా మండలాల ప్రజలు అధికార పార్టీ నాయకులను కోరుతున్నారు.



# అకాల వర్షానికి నష్టపోయిన రైతన్నలను ఆదుకోవాలి

## ఇల్లు కూలిపోయిన వారికి ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలి

## సీపీఐ మండల కార్యదర్శి నాగెల్లి లక్ష్మారెడ్డి

**చిగురుమామిడి, మే 06(జనం సాక్షి)**
మండలంలో వడగండ్ల వానలతో దెబ్బతిన్న పంటలకు ప్రభుత్వం తక్షణమే నష్టపరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని సీపీఐ మండల కార్యదర్శి నాగెల్లి లక్ష్మారెడ్డి డిమాండ్ చేశారు.మంగళవారం మండలంలోని సుందరగిరి, గాగిరెడ్డిపల్లి, ఇందుర్తి గ్రామాలలోపర్యటించి అకాల వర్షానికి నేల రాలిన మామిడి తోటలను, తడిసిన ధాన్యం కుప్పలను, కూలిన ఇండ్లను పరిశీలించారు. అష్టపోయిన వారిని ఆదుకోవడానికి రాష్ట్ర బి.సీ సంక్షేమ,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవ తీసుకోవాలని, ప్రభుత్వం తక్షణమే స్పందించి దెబ్బతిన్న మామిడి తోటలను, మొక్కజొన్నను, తడిసిన వరి ధాన్యాన్ని, వ్యవసాయ అధికారులు పంటలను,మామిడి తోటలను పరిశీలించి నష్టపరిహారం అంచనా వేసి ఎకరాకు మామిడి తోటకు 50 వేల, మొక్కజొన్న కు 40వేల రూపాయలు, వడ్లకు తగిన నష్టపరిహారం అందించాలని లక్ష్మారెడ్డి కోరారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కాంతాల శ్రీనివాస్ రెడ్డి, సీపీఐ మండల సహాయ కార్యదర్శి బూడిద సదాశివ, పైడిపల్లి వెంకటేష్, జిల్లా కౌన్సిల్ సభ్యులు ముద్రకోల రాజయ్య,తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం మండల కార్యదర్శి గోలీ బాపు రెడ్డి, సుందరగిరి, గాగిరెడ్డి పల్లె గ్రామ శాఖ కార్యదర్శులు ఎలగందుల రాజు,మంద ఎల్లయ్య, మాజీ కార్యదర్శి తాళ్ళపెల్లి చంద్రయ్య, గందె కొమురయ్య, బుర్ర రాజయ్య గౌడ్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి


## -సమ్మె నోటీసును జీఎంకి అందజేసిన సీఐటీయూ

**యైటింక్లయిన్ కాలని మే 06 (జనంసాక్షి) :**
ఈ నెల 20న తలపెట్టిన ఒక్కరోజు టోకెన్ సమ్మెను విజయవంతం చేయాలని సీఐటీయూ నాయకులు కార్మికులను కోరారు. మంగళవారం జీఎం బండి వెంకటయ్యను సీఐటీయూ నాయకులు కలిసి సమ్మె నోటీసును అందజేసి మాట్లాడారు. ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకోవడానికి, కార్మికులు పోరాడి తెచ్చుకున్న హక్కులను కాల రాయబడుతున్న కేంద్ర ప్రభుత్వ విధానాలకు, కార్మికుల శ్రమను దోపిడీ చేస్తున్న కార్పొరేట్ శక్తులకు వ్యతిరేకంగా భారత దేశ వ్యాప్తంగా ఉన్న అన్ని పరిశ్రమలలో కార్మికులు మే 20న సమ్మెలో భాగస్వాములు అవుతున్నందున సింగరేణి వ్యాప్తంగా కార్మికులందరూ సమ్మెలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. అన్ని కార్మిక సంఘాలు, కార్మికులు, కాంట్రాక్టు కార్మికులు స్వచ్ఛందంగా సమ్మెలో పాల్గొనాలన్నారు. సమ్మె నోటీసు అందజేసిన వారిలో డివిజన్ ఉపాధ్యక్షులు ఎస్. వెంకన్న, వైస్ ప్రెసిడెంట్ రాంప్రసాద్, నాయకులు భూమయ్య, శవణ్, బాలకృష్ణ, వినయ్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# డబల్ బెడ్ రూంల పనులు వేగవంతం చెయ్యాలి

## - మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్

**పెద్దపల్లి,మే 06(జనంసాక్షి) :**
ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు ఆదేశాల మేరకు మంగళవారం చందపల్లి లోని డబల్ బెడ్ రూంల వద్ద జరుగుతున్న అభివృద్ధి పనులను మున్సిపల్ కమిషనర్ పరిశీలించారు.ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రాంపల్లి,చందపల్లి లో డబల్ బెడ్ రూంల వద్ద పనులు పూర్తి కావడం జరుగుతుంది అని మంచినీటి వాటర్ ట్యాంక్లు,విద్యుత్ లైన్లు,రోడ్డు పనులు పూర్తి కావస్తున్నాయని సంబంధిత గుత్తేదారులకు పనులు వేగం పెంచాలని అన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ ఏఈ సతీష్, వర్క్ ఇన్స్పెక్టర్ వాణి,మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



# సిహెచ్‌పి కార్మికుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న యాజమాన్యం

కార్మికులపై ఉన్నటువంటి బాధ్యత,చిత్తశుద్ధి ఏంటో తెలియజేస్తుందన్నారు. ఎవరైనాపై అధికారులు సిహెచ్‌పిని సందర్శించడానికి వచ్చినప్పుడు లేదా సిహెచ్‌పిని ఆనుకొని ఉన్న రోడ్డు వెంబడి ఎవరైనా అధికారులుగానీ పెద్ద రాజకీయ నాయకులుగాని వెళ్తున్న క్రమంలో దుమ్ము ధూళి బయటకు రాకుండా అప్పటివరకు మాత్రమే చర్యలు తీసుకుంటున్నారని, సిహెచ్‌పిలో పగలు రాత్రి అని తేడా లేకుండా ఎల్లవేళలా సిహెచ్‌పిని దుమ్ము ధూళి కమ్మి ఉండడం వలన ఇటు సిహెచ్‌పిలో పనిచేసే కార్మికులు అలాగే రోడ్డుపై వెళ్లే వాహనదారులు,చుట్టుపకల ఉన్నటువంటి గ్రామస్తులు అనేక విధాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. సిహెచ్‌పిని ఆనుకొని ఉన్న రోడ్డుపై వెళ్లే వాహనదారులకు ఆ దుమ్ము ధూళి వలన ఎదురుగా వచ్చే వాహనాలు, వ్యక్తులు కూడా కనబడకపోవడం వలన ఇబ్బందిపడుతున్నారని, రోడ్డుపై పడినటువంటి ఆ దుమ్మును తొలగించకుండా దానిపైనే వాటర్ ట్యాంకర్‌తో నీళ్లు కొట్టించడం వలన రోడ్డు బురదగా తయారై ద్విచక్ర వాహనదారులు చాలా మంది కిందపడి గాయపడడం జరిగిందని తెలిపారు. ఇక సిహెచ్‌పిలో పనిచేసేటటువంటి కార్మికులు తరచూ అనారోగ్యాల బారినపడడం జరుగుతుందని, కార్మికులు పిఎంఈకి వెళ్తే పదిమంది కార్మికులలో కనీసం ఒకరు కూడా ఫిట్ అయ్యే



అవకాశాలు లేకపోవడం చూస్తుంటే కార్మికులు ఎలాంటి అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారోనని తెలిపారు. పీఎంఈకి వెళ్లిన కార్మికులలో ఎక్కువ శాతం మంది కార్మికులు శ్వాస సంబంధిత సమస్యలు, న్యుమోనిటీస్ వంటి అనారోగ్య సమస్యలు బాధపడుతున్నారని, ఫ్లో ఫిడర్లో చాలా కాలంగా మోకాలు లోతు వరకు బురదతో నిండి ఉండడం వలన కార్మికులు ఆ పని ప్రదేశాలలో పనిచేయడం చాలా ఇబ్బందితోపాటు పవర్ కేబుల్ సైతం కిందనే ఉండటం వల్ల కరెంట్ షాక్ వచ్చే అవకాశం ఉందని, ఆ బురదను తొలగించలేదని ఏఐటీయుసి నాయకులు తెలిపారు. కార్మికులు తమ ప్రాణాలను పణంగా పెట్టి సింగరేణి అభివృద్ధి కోసం ఎంతగానో కష్టపడుతుంటే కార్మికులకు కనీస సౌకర్యాలు కూడా కల్పించకపోవడం సిగ్గుచేటని, కార్మికుల కనీస అవసరాలు తీర్చడంలో కూడా సిహెచ్‌పి యాజమాన్యం పూర్తిగా విఫలమయిందన్నారు. జిఎం స్ట్రక్చర్ సమావేశంలో సిహెచ్‌పిలో పాండ్స్ ఏర్పాటు చేసి అందులో బొగ్గును డంపు చేసి తడిసిన తర్వాత ఫీడర్లో డంపు చేయాలని చెప్పినప్పటికీ ఇప్పటివరకు ఆ పాండ్స్ నిర్మాణం కోసం యాజమాన్యం కనీసం ఒక్క అడుగు కూడా ముందుకు వేయకపోవడం చూస్తుంటే సింగరేణి యజమాన్యానికి కార్మికుల ప్రాణాలు అంటే ఎంత విలువ ఉందో తెలుస్తుందని యూనియన్ నాయకులు దుయ్యబట్టారు. యాజమాన్యం ఇప్పటికైనా దుమ్ము,ధూళి లేవకుండా ఎప్పటికప్పుడు నీటిని పిచికారి చేయించాలని కోరారు.

# వక్ఫ్ చట్ట సవరణ జన జాగరణ అభియాన్ ప్రోగ్రాంలో భాగంగా కరీంనగర్లో బీజేవైఎం భారీ ర్యాలీ

**ఇన్నేళ్లు వక్ఫ్ బోర్డు ఎవరి సంక్షేమం ,అభివృద్ధి కోసం పనిచేసింది.?**

**వక్ఫ్ సవరణ బిల్లుతో ముస్లిం సమాజానికి ప్రయోజనం**

**బిజెపి జిల్లా అధ్యక్షులుగంగాడి కృష్ణారెడ్డి**




కరీంనగర్ బ్యూరో, మే 06 (జనంసాక్షి) :
క్ఫ్ చట్ట సవరణ జన జాగరణ అభియాన్ ప్రోగ్రాంలో భాగంగా భారతీయ జనతా యువమోర్చా కరీంనగర్ జిల్లా అధ్యక్షులు దురిశెట్టి సంపత్ ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం కరీంనగర్ లోని కోర్టు చౌరస్తా నుండి తెలంగాణ చౌక్ వరకు భారీ ర్యాలీ చేపట్టారు.ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూకేంద్ర ప్రభుత్వం ఇటీవల తీసుకువచ్చిన వక్ఫ్ సవరణ చట్టంపై కొందరు అపోహతో ఆందోళన కార్యక్రమాలు చేపట్టడం విచారకరమన్నారు. మరికొందరు వక్ఫ్ సవరణ బిల్లుపై పనిగట్టుకుని అనవసర రాద్ధాంతం చేస్తున్నారని విమర్శించారు. అన్యాయానికి గురవుతున్న నిరుపేద ముస్లింలకు న్యాయం చేయడానికి మోడీ ప్రభుత్వం వక్ఫ్ పై సవరణలు చేపడితే ఆ విషయంలో కొంతమంది పనిగట్టుకొని ముస్లిం సమాజాన్ని తప్పుదారి పట్టిస్తూ అనవసర రాద్ధాంతం చేస్తున్నారని తెలిపారు. వక్ఫ్ సవరణ చట్టం ద్వారా అనేక ప్రయోజనాలు ఉన్నాయి తప్ప , ఏలాంటి నష్టం లేదన్నారు. ముఖ్యంగా ముస్లింల ఆస్తులను దోచుకుని, వక్ఫ్ బోర్డు తో ఇన్నేళ్లు అన్ని విధాల ప్రయోజనం పొందిన వారికి సవరణ చట్టం మింగుడు పడటం లేదని , అందుకే సవరణ చట్టాన్నివ్యతిరేకిస్తున్నారని పేర్కొన్నారు. భారతదేశంలో డిఫెన్స్ కు18 లక్షల ఎకరాలు, రైల్వే కు 12 లక్షల ఎకరాలు, వక్ఫ్ కు ప్రస్తుత లెక్కల ప్రకారం 9.4 లక్షల ఎకరాల భూమి కలిగి ఉన్నాయన్నారు. ఆర్మీ, రైల్వే తర్వాత దేశంలోనే అతిపెద్ద మూడవ భూ యజమానిగా ఉన్న వక్ఫ్ బోర్డు , లక్షల కోట్ల ఆస్తి ,సంపద కలిగి ఉండి ఇన్నేళ్లు ఎవరి ప్రయోజనాల కోసం పనిచేసిందనే విషయాన్ని గ్రహించాలన్నారు. 1954, 1995, 2013లలో దేశానికి ప్రధానులుగా పని చేసిన నెహ్రూ, పీవీ నరసింహారావు, మన్మోహన్ సింగ్ లు వక్ఫ్ కు సర్వ హక్కులు అధికారాలు కట్టబెట్టి , మత ఆస్తుల రక్షణ కోసం ఏకంగా ప్రత్యేక కోర్టును కూడా ఏర్పాటు చేశారని తెలిపారు. నాడు కాంగ్రెస్ వక్ఫ్ కి సర్వక్కులు దార పోయడం నేడు శాపంగా మరి, అనేక సమస్యలకు మూలంగా నిలిచిందన్నారు. రిజిస్ట్రేషన్ యాక్ట్ ప్రకారం భూములు క్రయ, విక్రయాలు, గిఫ్ట్ డీడ్ లు చట్టబద్ధంగా జరగాలని చట్టం ఉంటే , వక్ఫ్ కు మాత్రం ఆ చట్టం వర్తించకుండా పోయిందన్నారు. చట్టం, న్యాయం, ఒకే రాజ్యాంగం ఉండాల్సిన దేశంలో వక్ఫ్ విషయంలో లేకపోవడం దారుణమన్నారు. ఒకసారి వక్ఫ్ వక్ఫ్ బోర్డు తమదే భూమి అని డిక్లేర్ చేసిన, గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చిన ఆ స్థలం వక్ఫ్ బోర్డుకి చెందుతుందన్నారు. చట్టబద్ధమైన డాక్యుమెంట్లు కలిగిన భూ యజమాల ఆస్తిని కూడా వక్ఫ్ బోర్డు తీసుకునే అధికారాలు ఉన్నాయని, డాక్యుమెంట్తో పని లేకుండా చెవిలో చెప్పిన కూడా డాక్యుమెంట్ అయ్యేస్థితి వక్ఫ్ కు అధికారం కల్పించారని, దీన్నిబట్టి పరిస్థితి ఎంత దారణమో అనే విషయాన్ని గ్రహించాలన్నారు. ప్రపంచంలో ఉన్న ఏ ముస్లిం దేశంలో కూడా వక్ఫ్ లాంటి చట్టం లేదనీ , కానీ కాంగ్రెస్ మైనార్టీ ఓటు బ్యాంకు రాజకీయం కోసం వక్ఫ్ బోర్డుకు సూపర్ పవర్స్ ఇచ్చి దేశంలోకి తీసుకువచ్చిందని పేర్కొన్నారు. దీంతో దేశంలో వక్ఫ్ ల్యాండ్ లు విపరీతంగా పెరిగిపోయాయని, ప్రతి గ్రామంలో వక్ఫ్ భూములు ఉన్నాయని తెలిపారు. అయితే ప్రస్తుతం ఈ వక్ఫ్ భూములు ఎవరి చేతిలో ఉన్నాయని విషయంపై, లక్షల కోట్ల విలువచేసే భూములు కలిగి , కోట్లాది రూపాయల ఆదాయం కలిగిన వక్ఫ్ బోర్డు వ్యవహారాలు సక్రమంగా లేకుండా, పాలన వ్యవస్థ బలహీనంగా ఉండి, ఎవరికి జవాబుదారీగా ఉండడం లేని కారణంగా కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ వ్యవస్థను క్రమబద్ధీకరించడానికి వీలుగా వక్ఫ్ పై (సవరణ) చట్టం 2025 ప్రవేశపెట్టిందన్నారు. వక్ఫ్ సవరణ బిల్లు ముస్లిం సమాజ ప్రయోజనాల కోసమేనని , సవరణ చట్టం ద్వారా అనేక లాభాలు ఉన్నాయని పేర్కొన్నారు. ముఖ్యంగా అవినీతిపరుల నుంచి ఆస్తులను రక్షించేందుకు , పారదర్శకత, డిజిటలైజేషన్ , అవినీతికి అడ్డుకట్ట, అక్రమార్కులపై చర్యల తో పాటు సాధికారత అంశాలకు ప్రాధాన్యమిస్తూ మోడీ ప్రభుత్వం వక్ఫ్ పై సవరణ (సంస్కరణ)లు చేపట్టిందన్నారు. అందులో భాగంగా వక్ఫ్ కి చెందిన ప్రతి అంగుళాన్ని డిజిటలీకరణ చేసి పారదర్శకంగా బోర్డును నిర్వహించే వ్యవస్థ తీసుకువచ్చిందన్నారు. కబ్జాకు గురైన వక్ఫ్ ఆస్తులను రక్షిస్తూ, కబ్జాదారుల భరతం పట్టే పని చేసిందన్నారు. వక్ఫ్ బోర్డులో జరుగుతున్న దోపిడీని అడ్డుకట్ట వేయడానికి చర్యలు తీసుకుంటూనే, ముస్లిం మహిళలకు బోర్డులో ప్రాతినిధ్యం కల్పించారని, కుటుంబ వక్ఫ్ లలో వారసత్వ హక్కులు లభించే విధంగా చట్టంలో మార్పులు జరిగాయని తెలిపారు. వక్ఫ్ పై సవరణలు చేపట్టి ఎన్నో ఏళ్ల నిరీక్షణకు మోదీ సర్కార్ తెరదించిందన్నారు. ఇట్టి ప్రోగ్రాంలో వక్ఫ్ సవరణ జన జాగరణ అభియాన్ కన్వీనర్ తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, కో కన్వీనర్, మైనార్టీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ ముజీబ్, మీడియా కన్వీనర్ కటకం లోకేష్, యువ మోర్చ బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీరాముల శ్రీకాంత్, శశిధర్ రెడ్డి ,నాయకులు పుప్పాల రఘు, నాగసముద్రం ప్రవీణ్ , మైనారిటీ మోర్చా జిల్లా అధ్యక్షులు సమీ పర్వీజ్ , బిజెపి, బీజేవైఎం నాయకులు అశోక్, సంపత్, అనిల్, సాయి, అజయ్,జిల్లా కార్యదర్శి మహేష్, జిల్లా అధికార ప్రతినిధులు రమేష్,ప్రసన్న,సాయి కృష్ణరెడ్డి,ప్రశాంత్, పొన్నాల రాం,అరుణ్,ప్రదీప్,శివారెడ్డి,బండి సాగర్, వినయ్, వంశీకృష్ణ,దిలీప్ తదితరులు పాల్గొన్నారు..



## విత్తన కొనుగోలు లో తీసుకోవాల్సిన జాగ్రత్తల పై రైతులకు అవగాహన

**మండల వ్యవసాయ అధికారి షేక్ ఖాదర్ హుస్సేన్**

జమ్మికుంట, మే 6 (జనంసాక్షి):
జమ్మికుంట మండలంలోని బిజిగిరి షరీఫ్ రైతు వేదిక పరిధిలో రాబోవు వానాకాలం సీజన్ కి సంబంధించి రైతులు పత్తి, వరి విత్తనాలు కొనుగోలు సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి మండల వ్యవసాయ అధికారి షేక్ ఖాదర్ హుస్సేన్ రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ రైతులు విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో తప్పనిసరిగా లైసెన్స్ కలిగిన డీలర్ల దగ్గర్నుంచి మాత్రమే కొనుగోలు చేయాలని,కొనుగోలు చేసిన ప్రతి విత్తనం ప్యాకెట్ కు తప్పనిసరి రసీదు తీసుకోవాలనీ, లాట్ నెంబర్ వివరాలు ఉన్నా రసీదు ను పొందాలని తెలియజేశారు.అనధికారిక వ్యక్తుల నుంచి ఎలాంటి విత్తనాలు కొనుగోలు చేయరాదని,ఎట్టి పరిస్థితుల్లో లూస్ పత్తి విత్తనాలు కొనుగోలు చేయరాదన్నారు.అన్ని బిజీ టు పత్తి విత్తనాల రకాలు దాదాపుగా ఒకే రకమైన దిగుబడి సామర్థ్యాన్ని కలిగి ఉంటాయని దయచేసి రైతులు కేవలం కొన్ని రకాల పత్తి విత్తనాలు మాత్రమే అధిక దిగుబడి ఇస్తున్నాయని అపోహపడి వాటి కోసము బ్లాక్ మార్కెట్లో కొనుగోలు చేయరాదని సూచించారు. పత్తి విత్తనాలు మే నెలలో వర్షాలు పడకముందే పెట్టడం వల్ల ఎండ తీవ్రతకు వాటి యొక్క మొలక సామర్థ్యం దెబ్బ తినే అవకాశం ఉంది కాబట్టి సరైన వర్షాలు పడిన తర్వాత మాత్రమే రైతులు పత్తి విత్తనాలు వేసుకోవాలని తెలియ చేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి షేక్ ఖాదర్ హుస్సేన్, వ్యవసాయ విస్తరణ అధికారి మహేందర్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్, ద్విచక్ర వాహనం ఢీ కొని ఒకరి కి తీవ్ర గాయాలు

**తాగిన మైకంలో ద్విచక్ర వాహనంతో ట్రాక్టర్ ట్రాలీనీ ఢీకొట్టడంతో యువకుడికి తీవ్ర గాయాలు**



మేడిపల్లి (జనంసాక్షి):
మండలంలోని పోరుమల్ల గ్రామ శివారులో జోగన్పల్లి క్రాస్ రోడ్డు వద్ద పల్సర్ బైక్ తో అతివేగంగా నడుపుతూ ట్రాక్టర్ యొక్క ట్రాలీ వెనుక భాగమైన టైరును ఢీకొట్టడంతో యువకుడికి తీవ్ర గాయాలయ్యాయి, మరో యువకుడికి స్వల్ప గాయాలతో బయటపడ్డాడు గ్రామంలోని బెల్టు షాపులో అతిగా మద్యం సేవించి దానికి సంబంధించిన రుసుము బకాయి పడటం వల్ల డబ్బులు ఎగ్గొట్టే ప్రయత్నంలో పల్సర్ బైక్ పై స్పీడ్ గా వెళ్లి మూలమలుపు వద్ద ట్రాక్టర్ వస్తుండడంతో అదుపుతప్పి వెనక ఉన్న ట్రాలీటైరుకు ఢీ కొట్టుకొని కిందనున్న కాలువలో పడిపోయారు స్థానికులు వెంటనే స్పందించి పోలీసులకు మరియు 108 సిబ్బందికి ఫోన్ చేయడంతో సకాలంలో స్పందించి వారిని జగిత్యాల ఏరియా ఆసుపత్రి కేంద్రానికి తరలించడం జరిగింది. యువకులు మందు మరియు మత్తు పదార్థాలకు అలవాటు పడి ప్రాణాలకు ముప్పుతెచ్చుకుంటున్నారు. వీటిపై రోడ్డు భద్రత గురించి జిల్లా ట్రాఫిక్ పోలీసు అధికారులు ఎప్పటికప్పుడు తగిన సూచనలు, సహాయ కేంద్రాలు మరియు డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు చేస్తున్నప్పటికీ, యువతలో మార్పు రాకపోవడంతో పలు ప్రమాదాలు జరుగుచున్నాయి.



## పాకిస్తాన్ దేశస్తులను మన దేశం నుండి బహిష్కరించాలి

**బిజెపి పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు**

జమ్మికుంట, మే 6 (జనం సాక్షి):
భారతదేశంలో నివసిస్తున్న పాకిస్థాన్ దేశస్థులను మన దేశం నుంచి బహిష్కరణ చేయాలని బిజెపి పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు స్థానిక ఎమ్మార్వో కి వినతి పత్రం అంద చేశారు.ఈ సందర్భంగా కొలకాని రాజు మాట్లాడుతూ, కాశ్మీర్ పాహల్గామ్ లో ఏప్రిల్ 22 రోజున పాకిస్థాన్ మరియు ఐ ఎస్ ఐ శిక్షణ పొందిన మతోన్మాద ఉగ్రవాదులు భారతీయులపై ముఖ్యంగా హిందువుల పై కాల్పులు జరిపి 26 మంది అమాయకులను చంపిన చర్యను యావత్ భారత దేశం ముక్తకంఠంతో ఖండించిందని, ప్రపంచ దేశాలు కూడా ఈ చర్యను ఖండించాయని, ఇలాగే పాక్ కవ్వింపు చర్యలకు పాల్పడితే భారత్ యుద్ధం ప్రకటిస్తే అమెరికా , జపాన్, ఇజ్రాయెల్ మెజారిటీ దేశాలు పాకిస్థాన్ ని ప్రపంచ పటంలో లేకుండా చేస్తాయని ఆ దేశాలు భారతదేశానికి బహిరంగంగా మద్దతు ప్రకటించాయని కానీ ఇక్కడున్న రాష్ట్ర ప్రభుత్వాలు బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ, కర్ణాటక, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాలు పాక్ జాతీయులను గుర్తించడంలో మీనమేషాలు లెక్కించడం శోచనీయం అని అన్నారు. ఇప్పటికే అన్ని రాష్ట్రాలకు నరేంద్ర మోడీ ప్రభుత్వం కేంద్ర హెూంశాఖ ఏప్రిల్ 25న ఇచ్చిన ఆదేశాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే నిర్ణయం తీసుకుని పాకిస్థాన్, బంగ్లాదేశ్ ఇతర దేశాల జాతీయులను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి వారిని వారి దేశాలకు పంపేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్చేశారు.ఈకార్యక్రమంలో జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, కైలాసకోటి గణేష్, రాజేష్ ఠాకూర్, గాండ్ల సంపత్, మోతె స్వామి, ఎదులాపురం అశోక్, ఇటుకాల స్వరూప, బచ్చు శివన్న, పల్లపు రవి, మోడం రాజు, రాకేష్ ఠాకూర్, రాము, కనుమల్ల లక్ష్మి, కేస స్వరూప, పొనగంటి రవి, ఉడుగుల మహేందర్, బొజ్జ శరత్ కుమార్, గంగాభవాని, కొండ్ర సులోచన, అప్పాల రవిందర్, ముకుందా సుధాకర్, కొండపర్తి ప్రవీణ్, రాచపల్లి ప్రశాంత్, శ్రీవర్తి అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# కష్టపడి పనిచేసే ప్రతీ కార్యకర్తకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది

## 2017 కంటే ముందున్న కార్యకర్తలకే ప్రాధాన్యత : ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్





ఎడపల్లి, మే 6 ( జనంసాక్షి ) :
కష్టపడి పని చేసే ప్రతీ కార్యకర్తకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని అయితే పార్టీ అధిష్ఠానం ఆదేశాల మేరకు 2017 కంటే ముందు ఉన్న కార్యకర్తలకు అధిక ప్రాధాన్యత కల్పించి రానున్న ఎన్నికలలో సముచిత న్యాయం అందిస్తామని ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ స్పష్టం చేశారు. మంగళవారం ఎడపల్లి మండలం సాటాపూర్ గేటు వద్ద బోధన్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశాన్ని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ మాట్లాడుతూ, కార్యకర్తలు పడ్డ శ్రమ, పట్టుదలతోనే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని ఆయన అన్నారు. అయితే క్షేత్రస్థాయిలో సంస్థాగతంగా పార్టీని మరింత బలోపేతం చేసేందుకు ఏఐసిసి అధ్యక్షులు ఖర్గే, రాహుల్ గాంధీ నేతృత్వంలో భారతదేశ వ్యాప్తంగా జిల్లా, మండల, గ్రామస్థాయిలో కార్యకర్తల సలహాలు సూచనలు తీసుకోవడంతో పాటు వారికి సముచిత న్యాయం కల్పించేందుకే ఈ సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన స్పష్టం చేశారు. మూడు సంవత్సరాలు మండల అధ్యక్షులుగా పనిచేసిన వారిని జిల్లా కమిటీలో చోటు కల్పించడం జరుగుతుందన్నారు. అలాగే గ్రామ, మండల స్థాయిలో ఎంపిక చేసే కమిటీలలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు సముచిత న్యాయం కల్పించడం జరుగుతుందని ఆయన వివరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హయాంలో అన్ని వర్గాలకు సముచిత ప్రాధాన్యం కల్పిస్తూ వారి అభివృద్ధి కోసం కృషి చేయడం జరుగుతుందన్నారు. అయితే కాంగ్రెస్ పార్టీని మొదటి నుండి వీడకుండా పార్టీ కోసం కృషి చేసిన సామాన్య కార్యకర్త నుండి బడా నాయకుల వరకు రానున్న ఎన్నికలలో సముచిత న్యాయం కల్పించడం జరుగుతుందన్నారు. నికార్సు అయినా కాంగ్రెస్ నాయకులు 2017 కంటే ముందు ఉండడం జరిగిందని అందువల్ల పిసిసి ఆదేశాల మేరకు వారికి అధిక ప్రాధాన్యం కల్పించడంతో పాటు పదవుల కేటాయింపులలో సైతం ప్రాధాన్యత ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీలో ఇటీవల చేరిన నాయకులతో మమేకమై ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త పనిచేయాలని అయితే రానున్న ఎన్నికలలో అధిష్ఠానం ఎవరికి టికెట్ అందిస్తుందో వారినే గెలిపించాలని ఆయన కోరారు. కాంగ్రెస్ పార్టీ నిజమైన కార్యకర్తను గుర్తించడం జరుగుతుందని అందువల్ల ఏ ఒక్క కార్యకర్త నిరాశ చెందకుండా పార్టీ అభివృద్ధి కోసం కృషి చేయాలని ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ కోరారు. ఈ కార్యక్రమంలో బోధన్ ఎమ్మెల్యే పి సుదర్శన్ రెడ్డి, టీపీసీసీ మాజీ పరిశీలకులు, జిసిసి చైర్మన్ కొట్నాక్ తిరుపతి, డిసిసి అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి, టీపీసీసీ డెలిగేట్ గంగాశంకర్, డీసీసీబీ చైర్మన్ రమేష్ రెడ్డి, డిసిసిబి డైరెక్టర్ గింజుపల్లి శరత్, కాంగ్రెస్ జిల్లా నాయకులు బిల్ల రామ్మోహన్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఈరంటి లింగం, మండల పార్టీ అధ్యక్షులు పులి శ్రీనివాస్ రావు, నియోజకవర్గ మండల పార్టీ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


## ఖని కళోత్సవాల పోస్టర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్..



**గోదావరిఖని, జనంసాక్షి:**
గోదావరి కళా సంఘాల సమాఖ్య ఆవిర్భవించిన సందర్భంగా 37వ ఆవిర్భావ వేడుకల పోస్టర్ ను రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ మక్కాన్సింగ్ ఆయన క్యాంపు కార్యాలయంలో గోదావరిఖని కళోత్సవాల పోస్టర్ ఆవిష్కరించినారు. తెలంగాణ ప్రభుత్వము భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతోఈనెల మూడవ వారంలో గోదావరి కళా సంఘాల సమాఖ్య 37వ ఆవిర్భావ వేడుకలను గోదావరిఖనిలో ఘనంగా నిర్వహించబోతున్నారు. ఈ ఉత్సవాలలో గోదావరిఖనికి చెందిన కళాసంస్థలన్నీయు తమ ప్రదర్శనలను ఇవ్వబోతున్నాయి. ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్సింగ్ తో పాటు ఇతర ప్రభుత్వ అధికారులు కళాసంస్థల ప్రతినిధులు హాజరవుతున్నారు.ఈ పోస్టర్ను ఆవిష్కరించిన కార్యక్రమంలో గోదావరి కళా సంఘాల సమాఖ్య అధ్యక్షులు కనకం రమణయ్య సహాయ కార్యదర్శి గద్దల శశిభూషణ్ ప్రచార కార్యదర్శి నాగుల శ్రీనివాస్ కళాకారులు లెల్లెల వెంకటేశ్వరరావు, నూకల మొండి, మోహన్ , మాజీ కార్పొరేటర్ బొంతల రాజేష్ , గుంపుల ఓదెలు, మాలేం మధు , పాల్గొన్నారు.

# పనిచేసే కార్యకర్తను గెలిపించే బాధ్యత నాదే

**బోధన్ ఎమ్మెల్యే పి సుదర్శన్ రెడ్డి**



**ఎడపల్లి, మే 6 ( జనంసాక్షి ) :**
కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేసే కార్యకర్తను రానున్న ఎన్నికలలో గెలిపించే బాధ్యత నాదేనని అయితే కాంగ్రెస్ కార్యకర్తలు పార్టీ కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని బోధన్ ఎమ్మెల్యే పి సుదర్శన్ రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం ఎడపల్లి మండలం సాటాపూర్ గేటు వద్ద కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం అన్ని వాగ్దానాలను నెరవేరుస్తున్నారని ఆయన స్పష్టం చేశారు. ఈ మేరకు గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లకు మహర్దశ కల్పించడంతో పాటు విద్య వైద్య రంగాలపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పని చేసే కార్యకర్తకు తగిన గుర్తింపు ఉండడంతో పాటు రానున్న ఎన్నికలలో వారి విజయానికి తాను వెన్నంటే ఉంటానని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ చేపట్టిన అభివృద్ధి ఫలాలను పార్టీ కార్యకర్తలు గ్రామంలోని ప్రతి ఇంటికి చేరవేసి రానున్న సంస్థాగత ఎన్నికలలో విజయం సాధించాలని ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో బోధన్ ఎమ్మెల్యే పి సుదర్శన్ రెడ్డి, టీపీసీసీ మాజీ పరిశీలకులు, జిసిసి చైర్మన్ కొట్నాక్ తిరుపతి, డిసిసి అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి, టీపీసీసీ డెలిగేట్ గంగాశంకర్, డీసీసీబీ చైర్మన్ రమేష్ రెడ్డి, డిసిసిబి డైరెక్టర్ గింజుపల్లి శరత్, కాంగ్రెస్ జిల్లా నాయకులు బిల్ల రామ్మోహన్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఈరంటి లింగం, మండల పార్టీ అధ్యక్షులు పులి శ్రీనివాస్ రావు, నియోజకవర్గ మండల పార్టీ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొత్త కూరగాయల మార్కెట్ నుంచి

# చికెన్, ఫిష్ దుకాణాలను తరలించాలి ..

**- ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి మార్కపురి సూర్య డిమాండ్ ..**



**గోదావరిఖని, జనం సాక్షి:**
స్థానిక పారిశ్రామిక ప్రాంతంలో అనేక సంవత్సరాలుగా కొత్త కూరగాయల మార్కెట్లో కూరగాయల హోల్సేల్ దుకాణాలతో పాటు చికెన్, ఫిష్ హోల్సేల్ దుకాణాలు నడవడం మూలంగా ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని అంతేగాకుండా చికెన్, ఫిష్ సంబంధించిన వ్యర్ధాలను పక్కనున్న నాలాలో వేయడం మూలంగా మురుగు వాసనతో ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని కాబట్టి స్థానిక ఎమ్మెల్యే గారు కొత్త కూరగాయల మార్కెట్ను రిపేర్ చేపిస్తున్న క్రమంలో కొత్త కూరగాయల మార్కెట్ పూర్తిగా హోల్సేల్ మరియు రిటైల్ కూరగాయల దుకాణదారులకు కేటాయించి చికెన్, ఫిష్ దుకాణాలను ఇక్కడి నుండి తరలించి వాటిని వేరే ప్రాంతంలో ఏర్పాటు చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి మార్కపురి సూర్య డిమాండ్ చేశారు. చికెన్ మరియు ఫిష్ కోసం ప్రత్యేకమైన మార్కెట్ ఏర్పాటు చేయడం ద్వారా కూరగాయల కోసం వచ్చే ప్రజలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉంటుందని తెలిపారు అంతేకాకుండా చికెన్ మరియు ఫిష్ దుకాణదారులు వాటి నుండి వచ్చే వేస్టేజ్ ను సరియైన పద్ధతిలో తరలించకపోవడం వల్ల దుర్వాసన రావడంతో పాటు మార్కెట్కు వచ్చే ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని వివరించారు. అంతేకాకుండా కూరగాయల వెహికల్స్ తో పాటు చికెన్ వెహికిల్స్ ఒకేసారి రావడం వల్ల మార్కెట్ మొత్తం చిందరవందరిగా తయారవుతుంది దీనికి శాశ్వత పరిష్కారం చికెన్ మరియు ఫిష్ మార్కెట్ను ఇక్కడి నుండి తరలించడమేనని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే , నగర కమిషనర్ ప్రజల ఆరోగ్యలను దృష్టిలో ఉంచుకో కచ్చితంగా చికెన్ ఫిష్ మార్కెట్లను తరలించాలని సూర్య కోరారు.

## శ్రీనివాసుకు సన్మానం..

**గోదావరిఖని, జనంసాక్షి:**
స్థానిక శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి ఆలయంలో 1999 బ్యాచ్ ఆర్మీ లో చేరిన సాకొండ శ్రీనివాస్ 26 సంవత్సరములు సుదీర్ఘంగా భారతదేశానికి సేవ చేశాడు. మనందరినీ కాపాడడానికి బోర్డర్ లో కాపలాగా ఉన్నారు. మంగళవారం పదవీవిరమణ పొంది గోదావరిఖని కి వచ్చిన సందర్భంగా ఆలయ కమిటీ,విశ్వబ్రాహ్మణ మనుమయ సంఘం ఆధ్వర్యంలో సన్మానం చేసారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ మనుమయ సంఘం అధ్యక్షులు ,కార్యదర్శి,కమిటీ మెంబెర్స్ ,నారాయణ చారి ,శ్రీనివాస్,కృష్ణాచారి, నరేందర్,రమేష్,సదానందం పాల్గొన్నారు.



# తెలంగాణ యాష్ పాండ్ సమీపంలో గ్రీన్ బెల్ట్ అభివృద్ధికి

**- ఎన్టీపీసీ-రామగుండం అండ్ తెలంగాణలో ప్లాంటేషన్ డ్రైవ్..**

**- ఎన్టీపీసీ ఆర్ఈడీ చందన్‌కుమార్ సమంత..**





**గోదావరిఖని, జనంసాక్షి :**
ఎన్టీపీసీ-రామగుండం అండ్ తెలంగాణ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చందన్‌కుమార్ సమంత మంగళవారం ప్లాంటేషన్ డ్రైవ్‌ను ప్రారంభించారు.ఆయనతో పాటు రామగుండం జీఎం (ఓఅండ్ఎం), ఏ.కే.త్రిపాఠి, జీఎం (ఓఅండ్ఎం) ముకుల్‌రాయ్, జీఎం (ఆపరేషన్) సింగరాయ్, హెడ్ బిజోయ్ కుమార్ సిక్దార్, ఎన్టీపీసీ (ఆర్అండ్‌టీ) అండ్ టీఎఫ్‌డీసీఎల్ బృందం నుండి ఇతర అధికారులు ఉన్నారు.ఎన్టీపీసీ చేసిన ఈ ప్రయత్నాలు పర్యావరణ సమతుల్యతను మెరుగుపరచడం, కార్బన్ సీక్వెస్ట్రేషన్‌ను పెంచడం,పరిసర ప్రాంతం,చుట్టుపక్కల జీవవైవిధ్యాన్ని పెంచడం లక్ష్యంగా పెట్టుకున్నాయని ఆర్ఈడీ చందన్‌కుమార్ సమంత తెలిపారు.ఎన్టీపీసీ దాని విద్యుత్ ప్లాంట్ల చుట్టూ అటవీకరణ, కార్బన్ సింక్‌ల సృష్టిపై దృష్టి సారించి, ప్లాంటేషన్ చొరవలలో చురుకుగా నిమగ్నమై ఉందన్నారు.ప్లాంట్ ప్రాంగణంలో..చుట్టుపక్కల గ్రీన్‌బెల్ట్‌ను అభివృద్ధి చేయడానికి ఎన్టీపీసీ-రామగుండం అండ్ తెలంగాణ ప్రారంభం నుండి విస్తృతమైన ప్లాంటేషన్ డ్రైవ్‌లను చేపట్టిందని పేర్కొన్నారు.స్థిరమైన అభివృద్ధికి తన నిరంతర నిబద్ధతలో భాగంగా, ఎన్టీపీసీ తెలంగాణ ఉప్పు నేల,అసమాన భూభాగంతో ప్రభావితమైన భూమిలో మొక్కల పెంపకం కార్యక్రమాన్ని ప్రారంభించిందన్నారు. ఇది గతంలో మొక్కల పెరుగుదలకు ఆటంకం కలిగించిందన్నారు. తెలంగాణ అటవీ అభివృద్ధి సంస్థ (టీఎఫ్‌డీసీఎల్) సహకారంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు, ఇది గ్రీన్ బెల్ట్ అభివృద్ధి కోసం తెలంగాణ ప్లాంట్ యాష్ చెరువు సమీపంలో భూమిని చదును చేయడం మరియు స్థల సంసిద్ధతను చేపట్టిందని సూచించారు. జిప్సం,ఎరువును ఉపయోగించి మంచి భూమి పొరలు వేయడం, నేల కండిషనింగ్ ద్వారా భూమిని నాటడానికి సిద్ధం చేశారు.33 ఎకరాల్లో వివిధ రకాల స్థానిక జాతులకు చెందిన 33,000 మొక్కలను నాటడానికి ఎన్టీపీసీ తెలంగాణ అటవీ అభివృద్ధి సంస్థ (టీఎఫ్‌డీసీఎల్)కు బాధ్యత అప్పగించిందని సమంత తెలిపారు.

# అనారోగ్యంతో వృద్ధురాలు మృతి..

**- నేత్రదానం చేసిన కుటుంబ సభ్యులు..**

గోదావరిఖని, జనంసాక్షి :



మరణించినా..ఆమె చూపు మాత్రం సజీవంగా ఈ లోకాన్ని చూస్తూనే ఉన్నాయి. నేత్రదానం చేసి ఆదర్శంగా నిలిచారు కుటుంబ సభ్యులు పెద్దపల్లి జిల్లా గోదావరిఖని శివాజీనగర్‌లో నివాసం ఉంటున్న బొద్దుల రాయమల్లమ్మ(70) అనే వృద్ధురాలు అనారోగ్యంతో మంగళవారం మృతి చెందారు. ఆమె కళ్ళను దానం చేస్తే, ఇద్దరు అంధులకు చూపును ప్రసాధించవచ్చుని కుటుంబ సభ్యులకు వారి సమీప బంధువు పర్ష రమేష్ అవగాహన కల్పించారు. మృతురాలి నేత్రాలను దానం చేయడానికి కొడుకు, కోడలు రాజు-అనిత, కూతురు, అల్లుడు సమ్మక్క-కుమార్ అంగీకారం తెలిపారు.ఎల్వీ ప్రసాద్ ఐ-బ్యాంకు సీనియర్ టెక్నీషియన్ ప్రదీప్‌నాయక్ సహకారంతో మృతురాలి నేత్రాలను సేకరించి, హైదరాబాద్‌కు తరలించారు.తల్లిని కోల్పోయిన దుఃఖంలో కూడా ఇద్దరు అంధులకు వెలుగులు ప్రసాదించడానికి తల్లి నేత్రాలను దానం చేసిన కొడుకు, కూతురు, కుటుంబ సభ్యులను సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, గౌరవ అధ్యక్షులు సానా రామకృష్ణారెడ్డి, ముఖ్య సలహాదారులు నూక రమేష్, కార్యదర్శి భీష్మాచారి, రాష్ట్ర ప్రచార కార్యదర్శి వాసు, జిల్లా మహిళా అధ్యక్షురాలు వెల్ది కవిత అభినందించారు. ఈ కార్యక్రమంలో పర్ష రమేష్, మాజీ సర్పంచ్ కుందారపు బాపు, బంధువులు పాల్గొన్నారు.

# వారం రోజులలో పాత ప్రభుత్వ ఆసుపత్రి భవనం కూల్చివేత పనులు పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



**పెద్దపల్లి,మే 06(జనంసాక్షి) :**
పెద్దపల్లి పట్టణంలో ప్రభుత్వ ఆసుపత్రి కూల్చివేత పనులు పరిశీలించిన జిల్లా కలెక్టర్ పెద్దపల్లి పట్టణంలోని పాత ప్రభుత్వ ఆసుపత్రి కూల్చివేత పనులు వారం రోజులలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి పట్టణంలో ప్రభుత్వ ఆసుపత్రి కూల్చివేత పనులు పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ పెద్దపల్లి లోని ప్రభుత్వ పాత ఆసుపత్రి భవన కూల్చివేత పనులు వారం రోజులలో పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు.పాత ఆసుపత్రి స్థానంలో నూతన ఆసుపత్రి భవన నిర్మాణ పనులు త్వరలోనే ప్రారంభమవుతాయని కలెక్టర్ తెలిపారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్,పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేష్,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# చట్టాలపై అవగాహన కలిగిఉండాలి

**- పెద్దపల్లి జిల్లా లీగల్ సర్వీస్ సెక్రటరీ స్వప్నరాణి**

**సుల్తానాబాద్,మే 06(జనంసాక్షి) :**
ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని పెద్దపల్లి జిల్లా లీగల్ సర్వీస్ సెక్రటరీ స్వప్నరాణి అన్నారు.సుల్తానాబాద్ మండలంలోని చిన్నకల్వల గ్రామపంచాయతీ ఆవరణలో మంగళవారం న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన న్యాయ విజ్ఞాన సదస్సు కార్యక్రమాన్ని గ్రామపంచాయతీ సెక్రటరీ రణధీర్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పెద్దపల్లి జిల్లా జడ్జి స్వప్నరాణి హాజరై మాట్లాడుతూ ప్రజలకు ఉచిత న్యాయ సహాయం అందాలనే ఉద్దేశంతో, చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని న్యాయ విజ్ఞాన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సైబర్ క్రైమ్ నేరాల పట్ల ఉద్యోగస్తులు, రైతులు, ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. 18 సంవత్సరాలు దాటని యువకులు లైసెన్స్ లు లేకుండా రోడ్లపై ఇష్టానుసారంగా వాహనాలు నడపడం వల్ల అధిక ప్రమాదాలు జరుగుతున్నాయని, దీనికి కారణమైన యువకులు, వారి యొక్క తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. వరకట్న వేధింపులు, భూ తగాదాలు, గృహహింస కేసుల యొక్క చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ మధ్యకాలంలో యువత అత్యధికంగా చేలరేగుతున్న డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాలకు లోను కాకుండా పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలని తల్లిదండ్రులకు దిశానిర్దేశం చేశారు. గంజాయి, డ్రగ్స్ కేసులలో నేరం నమోదవుతే, కఠినపరమైన శిక్షలు తప్పవని తెలిపారు. అనంతరం ప్రజల యొక్క సమస్యలను జిల్లా జడ్జి స్వప్నరాణి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రెటరీ రణధీర్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# ప్రతి దివ్యాంగుడికి యూ.డి.ఐ.డి నెంబర్ పై అవగాహన కల్పించాలి

**జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం.కాళిందిని**



పెద్దపల్లి,మే 06(జనంసాక్షి) :
ప్రతి దివ్యాంగుడికి యూ.డి.ఐ.డి నెంబర్ పై అవగాహన కల్పించాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం.కాళిందిని అన్నారు.మంగళవారం జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం.కాళిందిని సమీకృత జిల్లా కలెక్టరేట్ లో యూనిక్ డిసేబులిటీ ఐడి జారీ పై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి, జడ్పీ సీఈఓ నరేందర్ లతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం.కాళిందిని మాట్లాడుతూ, అక్టోబర్ 31, 2023 నాటికి జారీ చేసిన సదరం సర్టిఫికెట్లకు యూ.డి.ఐ.డి కార్డు నెంబర్ జనరేట్ చేసి దివ్యాంగులకు పంపిణీ చేశామని అన్నారు. దివ్యాంగులకు ఎవరికైనా యూ.డి.ఐ.డి నెంబర్ లేని పక్షంలో ఆధార్ నెంబర్ లేదా మొబైల్ నెంబర్ ద్వారా యూ.డి.ఐ.డి పోర్టల్ నందు తెలుసుకోవచ్చని తెలిపారు.నవంబర్ 1, 2023 కంటే ముందు సదరం సర్టిఫికెట్ ఉండి, యూ.డి.ఐ.డి కార్డు లేని దివ్యాంగులు జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కార్యాలయంలో సంప్రదిస్తే జనరేట్ చేయడం జరుగుతుందని తెలిపారు. సదరం సర్టిఫికెట్ ఉన్న దివ్యాంగులకు యు డి ఐ డి కార్డు స్పీడ్ పోస్ట్ ద్వారా అందుతుందని అన్నారు. గుడ్డి వారు, లో విజన్, కుష్టి వ్యాధి గ్రస్తులు, వినికిడి సమస్య గలవారు, అంగవైకల్యం గలవారు, మానసిక వైకల్యం గల వారికి వైకల్య శాతాన్ని పరిశీలించి యూ.డి.ఐ.డి కార్డులు జారీ చేయాల్సి ఉంటుం దని అన్నారు. నూతనంగా యూ.డి.ఐ.డి కార్డుల కోసం మీసేవ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. నూతనంగా యూ.డి.ఐ.డి కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న వారికి ఆసుపత్రి లో స్లాట్ బుకింగ్ చేసి సమాచారం అందించాలని, నిర్ధారణ పరీక్షలు నిర్వహించిన తర్వాత యూ.డి.ఐ.డి కార్డు జనరెట్ చేయాలని అన్నారు.యు డి ఐ డి కార్డుల జారీ, వాటి వినియోగం పట్ల దివ్యాం గులకు ఉన్న వివిధ సందేహాలను అధికారులు నివృత్తి చేశారు.ఈ సమావేశంలో ఎంపీడీవోలు, భవిత సెంటర్ నిర్వాహకులు, దివ్యాంగులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ట్రినిటీ ఇంజనీరింగ్ కళాశాలలో టెక్నో స్పార్క్ 2కే 25,జాతీయ స్థాయి టెక్నికల్ సింపోజియం

## - ముఖ్యఅతిథిగా హాజరైన రాజు అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్



పెద్దపల్లి,మే 06(జనంసాక్షి) :
పెద్దపల్లి పట్టణంలోని స్థానిక ట్రినిటీ ఇంజనీరింగ్ కళాశాలలో టెక్నో స్పార్క్ 2కె 25,జాతీయ స్థాయి టెక్నికల్ సింపోజియం నీ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన రాజు అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ ట్రాన్స్కోలి చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి ప్రాజెక్ట్ ఎక్స్పో టెక్నికల్ ప్రాజెక్ట్స్ అంశాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కళాశాల అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ ఓట్ల అశోక్ కుమార్ మాట్లాడుతూ తమ యొక్క కళాశాల ఆధ్వర్యంలో ఒక్కరోజు జాతీయస్థాయి టెక్నో స్పార్క్ 2కె 25 టెక్నికల్ సింపోసియం నిర్వహించడం ద్వారా వివిధ ఇంజనీరింగ్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు వారి యొక్క ప్రతిభను వెలికి తీసే విధంగా కార్యక్రమాలు రూపొందించి వారికి ఒక అవకాశం ఇవ్వడం జరిగిందని ఈ యొక్క కార్యక్రమంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా,తెలంగాణ కు చెందిన వివిధ కళాశాల




విద్యార్థులు టెక్నికల్ సింపోసిజంలో ఉత్సాహంగా పాల్గొని వారి యొక్క అంశాలను ప్రదర్శించడం జరిగింది. ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి అతిధుల చేతుల మీదుగా మేమంతా మరియు సర్టిఫికెట్ నగదు బహుమతి అందజేషారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్యగా అతిథిగా విచ్చేసిన రాజు అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ ట్రాన్స్కో మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు వినూత్నంగా ఆలోచించడం మొదలు పెడితే నూతన ఆవిష్కరణలకు పునాది అవుతుందని తద్వారా మనయొక్క దేశ అభివృద్ధిలో ప్రముఖ పాత్ర పోషించడం జరుగుతుందని మనలో నైపుణ్యత ప్రదర్శించడం ప్రస్తుతం ఎంతో ముఖ్యమని నవ సమాజ నిర్మాణంలో యువ ఇంజనీర్ల పాత్ర రానున్న కాలంలో ప్రాముఖ్యత ఏర్పడుతుందని విద్యార్థులు ఎప్పటికప్పుడు చదువుతోపాటు దేశంలో జరుగుతున్న నూతన ఆవిష్కరణలను గమనిస్తూ వారిలో ఆలోచన శక్తి ఏర్పడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ అశోక్ కుమార్, ప్రిన్సిపల్ డాక్టర్ మణి గణేషన్,ఏవో సురేష్,రాజిరెడ్డి ఇతర విభాగాధిపతులు డాక్టర్ నటరాజన్,డాక్టర్ ఆరిఫ్, స్వాతి, ప్రభాకర్, పద్మిని మరియు సీనియర్ ఉపాధ్యాయులు,తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతాల్లోని గొలుసు రోడ్లకు మహర్దశ

## ఎమ్మెల్యే విజయరమణరావు



**ఎలిగేడు,మే 06(జనంసాక్షి) :**
మండలంలోని శివపల్లి గ్రామం నుండి నర్సయ్యపల్లి (ఎస్. సి. కాలనీ) వరకు బి.టి రోడ్డు నిర్మాణం కోసం గ్రాంటు : సి ఆర్ ఆర్2024-25 ద్వారా రూ. 2,40,00,000 /- రూపాయల నిధులతో స్థానిక నాయకులతో కలిసి శంకుస్థాపన చేసిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణరావు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణరావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలకు రోడ్లు నిర్మించడం ద్వారా ఆయా ప్రాంతాల అభివృద్ధి చెందుతాయని అన్నారు. ఇందుకోసమే గొలుసు రోడ్లను గుర్తించి అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. త్వరలోనే శివపల్లి



నుండి సుల్తాన్ పూర్ రోడ్డును కూడా అభివృద్ధి చేయనున్నట్టు చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లోని రోడ్లు చెడిపోకుండా కాపాడుకునే బాధ్యత అందరిపై ఉందన్నారు. ట్రాక్టర్ల ద్వారా కేజీ వీల్స్ ను రోడ్లపై నడపవద్దని, ఇందుకోసం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని ఎమ్మెల్యే రైతులకు విజ్ఞప్తి చేశారు. ఎలాంటి కటింగులు లేకుండా పెద్దపల్లి నియోజకవర్గంలో వడ్ల కొనుగోళ్ళు సాఫీగా జరుగుతున్నాయని చెప్పారు. రైతుల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నేత దుగ్యాల సంతోష్‌రావు,కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు, కాంట్రాక్టర్లు,గ్రామస్తులు, తదితరులుపాల్గొన్నారు.

# పదిలో మురిసిన ఇందూరు కుసుమాలు

## రాష్ట్రస్థాయిలో ర్యాంకు సాధించిన టి సంజన

**బోధన్, మే 6 ( జనంసాక్షి ) :**
బోధన్ పట్టణ శివారులోని ఇందూరు మోడల్ పాఠశాల విద్యార్థులు పదవ తరగతి పరీక్ష ఫలితాలలో మెరుగైన ఫలితాలు సాధించి రాష్ట్రస్థాయిలో మార్కులు సాధించారు. ఈ మేరకు బోధన్ మండలం పెగడాపల్లి గ్రామానికి చెందిన మధ్యతరగతి కుటుంబ సభ్యులు అయిన రామయ్య శ్యామల దంపతుల కూతురు టి సంజన రాష్ట్ర స్థాయిలో 600 మార్కులకు గాను 588 మార్కులు సాధించి ఇందూరు మోడల్ పాఠశాలతో పాటు బోధన్ పట్టణానికి వన్నె తెచ్చారు. విద్యార్థుల విజయ పరంపరలో ఇందూరు మోడల్ పాఠశాల కరస్పాండెంట్ కొడాలి కిషోర్ పాత్ర కీలకంగా ఉందనడంలో ఎలాంటి సందేహం లేదు. ప్రైమరీ పాఠశాల నుండి మొదలుకొని పదో తరగతి విద్యార్థుల వరకు ప్రత్యేక దృష్టిసారించడంతో




పాటు ఆయా సబ్జెక్టుల్లో వెనుకబడి ఉన్న విద్యార్థులను గుర్తించి వారికి ప్రత్యేక తరగతులను ఏర్పాటు చేస్తూ వారిలో మనోధైర్యాన్ని ఇవ్వడంలో కొడాలి కిషోర్ ప్రత్యేక దృష్టి సారించారని చెప్పవచ్చు. దాంతోనే గత పదవ తరగతి పరీక్ష ఫలితాలలో రాష్ట్రస్థాయిలో టి సంజన 588 మార్కులు, ఎం ఐశ్వర్య 582, జె సంజన 572, కీర్తన 567 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో గుర్తింపు సాధించారు. ఈ సందర్భంగా కొడాలి కిషోర్ మాట్లాడుతూ, పదవ తరగతి పరీక్ష ఫలితాలలో మెరుగైన ఫలితాలు సాధించిన ప్రతి ఒక్క విద్యార్థికి అభినందనలు తెలిపారు. ఇందుకు తోడ్పడిన ఇందూరు మోడల్ పాఠశాల అధ్యాపక బృందం తో పాటు విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మా పాఠశాల పై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా మున్ముందు సైతం మెరుగైన ఫలితాలను అందిస్తామని కొడాలి కిషోర్ జనంసాక్షి తో వివరించారు.



# అయ్యప్ప దేవాలయానికి విరాళం అందజేసిన కాంగ్రెస్ నేత

సుల్తానాబాద్,మే 06(జనంసాక్షి) :
మున్సిపల్ పరిధిలోని శాస్త్రి నగర్ లో నూతనంగా నిర్మాణం చేయనున్న అయ్యప్ప స్వామి దేవాలయ నిర్మాణానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత స్పోర్ట్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి అమీరిశెట్టి తిరుపతి 11వేల 116 రూపాయలను విరాళంగా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిరి మహేందర్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు ముస్త్యా ల రవీందర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.